నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
గుంటూరు పల్నాడు
గురువారం 11 సెప్టెంబర్ 2025 - పేజీలు 8








## అంతర్జాతీయ స్థాయి విద్యా కేంద్రంగా...

# ఆచార్య నాగార్జున యూనివర్సిటీ

### నేడు 49వ వ్యవస్థాపక దినోత్సవం - వర్సిటీలో ఘనంగా ఏర్పాట్లు

**గుంటూరు మేజర్ న్యూస్:** అంతర్జాతీయ విద్యా కేంద్రంగా ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయంగా పేరు గడించనుంది. బోధన, పరిశోధనలో అగ్రగామిగా నిలుస్తూ... ప్రపంచ స్థాయి మౌలిక వసతుల కల్పనకు పెద్దపీట వేస్తూ విద్యా సుగందాలను వెదజల్లుతూ.. రాజధాని విశ్వవిద్యాలయం గా ఖ్యాతి గడిరచిన ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం 49వ వ్యవస్థాపక దినోత్సవం వేడుకకు సిద్ధమైంది.గత విజయాలను స్మరించుకుంటూ భవిష్యత్తు లక్ష్యాలను నిర్దేశించుకోవడానికి ఇది ఒక చక్కని అవకాశంగా, ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం రాబోయే రోజుల్లో ఒక అంతర్జాతీయ స్థాయి విద్యా కేంద్రంగా ఎదగడానికి ఈ ప్రయాణం ఒక పునాదిగా నిలువనుందనీ నిపుణులు అంటున్నారు.

**స్థాపన మరియు ప్రారంభ దశ :**

తొలుత గుంటూరు, కృష్ణ, ప్రకాశం ప్రాంత ప్రజల ఉన్నత విద్యా అవసరాలను తీర్చడానికి 1970లో గుంటూరు జిల్లా నల్లపాడు లో ఆంధ్ర విశ్వవిద్యాలయం పోస్ట్-గ్రాడ్యుయేట్ కేంద్రంగా ప్రారంభమై, 1976 సెప్టెంబర్ 11వ తేదీ స్వతంత్ర విశ్వవిద్యాలయంగా నాగార్జున విశ్వవిద్యాలయం పేరుపొందింది. అప్పటి భారత రాష్ట్రపతి ఫక్రుద్దీన్ ఆలీ అహ్మాద్ చేతుల మీదుగా సుమారు300 ఎకరాల విస్తీర్ణంలో గుంటూరు, విజయవాడ ప్రాంతాల మధ్య ఏర్పాటు చేయబడిరది. గొప్ప బౌద్ధ తత్వవేత్త ఆచార్య నాగార్జునుడి స్మారకార్థం ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయంగా పేరు గడిరచి ఈ ప్రాంతంలో చారిత్రక, విద్యా వైభవాన్ని కనబరిచింది. ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం ప్రాంగణంలో ఆర్ట్స్, సైన్స్, ఫార్మసీ, ఆర్కిటెక్చర్, ఫిజికల్ ఎడ్యుకేషన్, ఇంజనీరింగ్ వంటి ఆరు కళాశాలలు ఉన్నాయి. నేడు రెగ్యులర్ విధానంలో 65 యుజి, పీజీ, వృత్తి విద్య కోర్సులు అందిస్తున్నది. 2008లో ప్రారంభమైన దూరవిద్య కేంద్రం 43 కోర్సులు అందుబాటులో ఉన్నాయి. సి ఎస్ ఆర్, సెంటర్ ఫర్ ఉమెన్ స్టడీస్, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అధ్యయన కేంద్రం, మహాత్మ జ్యోతిరావు పూలే అధ్యయన కేంద్రం, బాబు జగ్జీవన్ రామ్ చ్కెర్, సెంటర్ ఫర్ గాండియన్ స్టడీస్ డాక్టర్ కొత్త సచ్చిదానందమూర్తి అధ్యయన కేంద్రం నెలకొల్పడం ద్వారా విస్తృత పరిశోధనలకు అవకాశం కల్పిస్తుంది. వీటితోపాటు వర్సిటీకి 220 అనుబంధంగా కళాశాలలు ఉన్నాయి. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సౌజన్యంతో ఇంజనీరింగ్ , సైన్స్ సంబంధిత ప్రతిష్టాత్మక ప్రయోగశాలలు అందుబాటులో ఉన్నాయి. యూజీసీ, సి ఎస్ ఐ ఆర్, ఐ సి ఎస్ ఎస్ ఆర్, డి బి టి, ఇస్రో వంటి జాతీయ సంస్థల ద్వారా రీసెర్చ్ ప్రాజెక్టులు మరియు ఆంధ్రప్రదేశ్ స్కిల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ ద్వారా శిక్షణ తరగతులు

మిగతా 3వ పేజీలో



## శాస్త్ర, విజ్ఞానాభివృద్ధికి తోడ్పడిన

# డాక్టర్ నాయుడమ్మ

- తెలంగాణ గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ
- తెనాలిలో ఘనంగా నాయుడమ్మ స్మారక అవార్డుల ప్రధానం
- గ్రామీణులకు టెక్నాలజీని పరిచయం చేసిన నాయుడమ్మ

**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో**

శాస్త్రవిజ్ఞానం ప్రజల పురోభివృద్ధికి తోడ్పడేందుకు డాక్టర్ యలవర్తి నాయుడమ్మ తపించారనీ, ఆదిశగా జీవితకాలం పనిచేసి ఎన్నో విజయాలను సాధించారని తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ కొనియాడారు. బుధవారం తెనాలిలోని తెనాలి రామకృష్ణ కవి కళాక్షేత్రం లో డాక్టర్ యలవర్తి నాయుడమ్మ సైన్స్ అండ్ టెక్నాలజీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో జరిగిన డాక్టర్ యలవర్తి నాయుడమ్మ స్మారక అవార్డు ప్రధానోత్సవ కార్యక్రమంలో

మిగతా 3వ పేజీలో




## ఎస్సి, ఎస్టి కమిషన్

# దళితులకు కాపరి

- దళితుల హక్కులకు అడ్డుపడుతున్న అగ్రవర్ణాలు
- దళితుల తిరుగుబాటు కారణంగానే ఎస్సీ ఎస్టీ రక్షణ చట్టం
- తెలంగాణ రాష్ట్ర ఎస్.సి,, ఎస్.టి. కమిషన్ చైర్మన్- బక్కి వెంకటయ్య



**గుంటూరు మేజర్ న్యూస్ :** అన్ని విషయాలలో దళితులను కాపరిగా ఎస్.సి, ఎస్.టి. కమీషన్ పని చేస్తుందని తెలంగాణ రాష్ట్ర ఎస్.సి., ఎస్.టి. కమీషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య అన్నారు. దళిత బహుజన ఫ్రంట్ ఆద్వర్యంలో చుండురు పల్లెవీరుడు కొమ్మేర్ల అనిల్ కుమార్ 34 వ సంస్మరణ సభను పల్లె వీరుల మహాస్తోవంగా బుదవారం గుంటూరు బ్రాడిపేటలో గల గుర్రం జాషువా విజ్ఞాన కేంద్రంలో జరిగిన సభలో వెంకటయ్య ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. రాజ్యాంగం ద్వారా డా. బి.ఆర్. అంబేద్కర్ దళితుల రక్షణకు ఎన్నో హక్కులు కల్పించినప్పటికి ఆయా ప్రభుత్యాలు ఆయా హక్కులను అందించకపోవటంమూలంగానే దళితుల సమస్యల తో కొట్టి మిట్లాడుతున్నారని అయన వివరించారు ఆంధ్ర ప్రాంతంలో జరిగిన కారంచేడు, చుండూరు, నిరుకొండ వంటి మారణకాండల సందర్బంలో మేము కన్నీటి పర్యంతం అయ్యామని ఆయన ఆవేధన వక్తంచేసారు . దాడులపై దళితులు తిరుగుబాటు ఫలితంగానే ప్రత్యే కంగా ఎస్.సి, ఎస్.. రక్షణ చట్టం రూపొందిందని వివరించారు. తెలంగాణ రాష్ట్రంలో ఇప్పటికె రెండు గ్లాసుల విధానం రద్దు చేయగలిగామని, దళిత బాధిత కుటుంబాలకు నష్టపరిహారం. ఇప్పించడం లోనూ, ఇళ్ళు నిర్మాణం చేయించటంలో నిరంతరం కమీషన్ ద్వారా కృషి చేశామని అయన వివరించారు. మనిషిని

మిగతా 3వ పేజీలో

# తాడికొండ యార్డులో ఎరువుల డిపో పునఃప్రారంభం

**– డీసీఎంఎస్ చైర్మన్ హరిబాబు**

**గుంటూరు రూరల్, మేజర్ న్యూస్ :**

గుంటూరు జిల్లా తాడికొండ మార్కెట్ యార్డ్ పరిధిలో రైతులకు ఎరువుల కొరత లేకుండా చేయాలనే ఉద్దేశంతో కేంద్ర మంత్రివర్యులు డా. పెమ్మసాని చంద్రశేఖర్ సూచనలు, స్థానిక శాసనసభ్యులు తెనాలి శ్రావణ్ కుమార్ ఆదేశాల మేరకు డిసిఎంఎస్ ఎరువుల డిపోను బుధవారం పునఃప్రారంభం చేశారు. ఈ సందర్భంగా డీ సి ఎం ఎస్ చైర్మన్ వడ్రాణం హరిబాబు మాట్లాడుతూ... ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్, కేంద్ర మంత్రివర్యులు డా. పెమ్మసాని చంద్రశేఖర్ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా రైతులకు అవసరమైన ఎరువులు సకాలంలో అందేలా కూటమి ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోందని అన్నారు. రైతులకు అవసరమైన ఎరువుల మోతాదును ముందుగానే దృష్టిలో పెట్టుకొని, హరిబాబు ఈ విషయాన్ని డా. పెమ్మసాని చంద్రశేఖర్ దృష్టిలో పెట్టారు. దీనిపై స్పందించిన



డా. పెమ్మసాని స్వయంగా కేంద్ర కెమికల్, ఫర్టిలైజర్ మంత్రి జేపీ నడ్డాతో చర్చించి, రాష్ట్రానికి మరింత ఎక్కువ మోతాదులో ఎరువులు వచ్చేలా చర్యలు చేపట్టారని తెలిపారు. డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్, మంత్రి అచ్చెంనాయుడు కూడా ఈ అంశంపై చర్చించి, రైతులకు అన్నిరకాల ఎరువులు సకాలంలో ఇస్తున్నామని వివరించారు. జగన్ ప్రభుత్వం కాలంలో కేవలం 12 లక్షల మెట్రిక్ టన్నులు మాత్రమే ఇచ్చారని, ప్రస్తుతం కూటమి ప్రభుత్వం 15 లక్షల మెట్రిక్ టన్నులు అందించగా, అదనంగా 36 టన్నులు ఇవ్వడానికి సిద్ధంగా ఉందని వివరించారు. కొంతమంది జగన్ పేటీమ్ బ్లూ-బ్యాచ్ తప్పుడు సమాచారాన్ని ప్రజల్లోకి తెసుకుకొచ్చారు. దాని వల్ల కొంత మంది రైతులు భయభ్రాంతులకు గురవుతున్నారని పేర్కొన్నారు. రైతులకు ఎరువుల కొరత రాకుండా చూసే బాధ్యత తమపై ఉందని హరిబాబు ఈ సందర్భంగా వారికి హామీ ఇచ్చారు. కార్యక్రమంలో తాడికొండ మార్కెట్ యార్డ్ చైర్మన్ నిలలా కృష్ణారావు, ఎడిఏ టీ శ్రీనివాసరావు, గుంటూరు మార్క్‌ఫైడ్ M D నరిసింహరెడ్డి, DCMS బిజినెస్ మేనేజర్ హరగోపాల్, స్థానికి అగ్రికల్చర్ ఆఫీసర్ నాయక్, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ పూర్ణచంద్రరావు, సొసైటీ చైర్మన్ గోగినేని శ్రీనివాసరావు, తాడికొండ టీడీపీ పార్టీ ప్రెసిడెంట్ ఆలపాటి బాల చంద్రారావు, గోగినేని శ్రీనివాస్, యక్కిట్ల శ్రీను, అల్లాడి సుబ్బారావు, కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# పి.ఏ.ఎస్ కళాశాలను సందర్శించిన ఆర్.ఐ.ఓ



**ప్రత్తిపాడు, మేజర్ న్యూస్ :** పెదనందిపాడు ఆర్ట్స్ అండ్ సైన్సెస్ కళాశాలను నూతనంగా గుంటూరు రీజనల్ ఇన్స్పెక్షన్ ఆఫీసర్ (ఆర్.ఐ.ఓ)గా బాధ్యతలు చేపట్టిన జి.సునీత ఆకస్మికంగా తనిఖీ చేశారు. బుధవారం సాయంత్రం పెదనందిపాడు వచ్చిన ఆర్ ఐ ఓ సునీత కళాశాల ప్రాంతాన్ని తనిఖీ చేశారు. ఫైనల్ పరీక్షలకు కళాశాలలో అన్ని సౌకర్యాలు ఉన్నాయా లేదా, ల్యాబ్‌లు సిద్ధంగా ఉన్నాయా లేదా అని ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా కళాశాల సౌకర్యాలపై ఆమె సంతృప్తి వ్యక్తం చేశారు. కళాశాల పరిసరాలు కూడా పరి శుభ్రంగా ఉన్నాయని, విద్యార్థులు పరీక్షలు వ్రాయడానికి వాతావరణం బాగున్నదని ఆమె అన్నారు. తదనంతరం ఆమె వెంట గారు ఇంటర్మీడియట్ కోర్సులకు సంబంధించిన రికార్డులను పరిశీలించినారు. అలాగే క్లాస్ రూమ్స్, ఇంటర్మీడియట్ లాబ్స్ మరియు పరీక్షల నిర్వహించే రూములలోని సీ.సీ కెమెరాలను, సీటింగ్ సామర్థ్యాన్ని పరిశీలించినారు. ఆమె వెంట కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జి వీర రాఘవయ్య, వైస్ ప్రిన్సిపాల్ కె ప్రతాప్ కుమార్, ఎన్.సి.సి ఆఫీసర్ డాక్టర్ పి. శ్రీనివాస్, అధ్యాపకులు ఉన్నారు.

# ఘనంగా సిబిఎన్ భువనేశ్వరి దంపతుల వివాహ వార్షికోత్సవ వేడుకలు






**దుగ్గిరాల, మేజర్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సతీమణి నారా భువనేశ్వరి దంపతుల వివాహ వార్షికోత్సవ వేడుకలను బుధవారం దుగ్గిరాల రైలుపేటలో గల అన్నా క్యాంటీన్ వద్ద ఘనంగా నిర్వహించారు. సూపర్ సిక్స్, సూపర్ హిట్ పేరుతో గలఆరు అంకెల ఆకారంలో తయారు చేసిన పథకాల చిత్రాలుతో భారీ కేకును మహిళ మణులు నాయకుల సమక్షంలో కట్ చేసి వివాహ శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం అన్న క్యాంటీన్ వద్ద నిరుపేదలకు అన్న సంతర్పణ జరిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వాణిజ్య విభాగం ప్రధాన కార్యదర్శి గూడూరు వెంకటరావు, గద్దె వాసు, నక్క చిరంజీవి ,నాయుడు బాబురావు, నరేంద్ర తాడిపోయిన ఏడుకొండలు ,పఠాన్ జున్ను ఖాన్, ఆదిపూడి వెంకటేశ్వరమ్మ ,విజయలక్ష్మి ,స్వప్న ,కోటేశ్వరి, శివ కుమారి, పార్టీ కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# వి.జె కళాశాల అధ్యాపకునికి పి.హెచ్.డి ప్రధానం

**మంగళగిరి, మేజర్ న్యూస్ :**

నగరంలోని వి.జె కళాశాల జంతుశాస్త్ర అధ్యాపకుడు బి.వి.ఎల్. ఆరాధ్య శర్మ ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం నుండి పి. హెచ్.డి పట్టా పొందారు. ఈ సందర్భంగా బుధవారం కళాశాలలో ఏర్పాటు చేసిన అభినందన సభలో కళాశాల సెక్రటరీ %డ% కరస్పాండెంట్ ప్రెగడ రాజశేఖర్ మాట్లాడుతూ, “ముగిల్ సెఫాలస్ యొక్క జీవశాస్త్ర, బయోకెమికల్ పరిశీలనలను కృష్ణా ఎస్ట్యూరీ నుంచి ముల్లెట్ ఫిషరీపై లోతైన పరిశోధనలు చేసి డాక్టరేట్ పొందారు” అని తెలిపారు. ఆరాధ్య శర్మ ఈ పరిశోధనను ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం జంతుశాస్త్రం, ఆక్వాకల్చర్ విభాగం ప్రొఫెసర్ పి.వి.కృష్ణ మార్గదర్శకత్వంలో పూర్తి చేసినట్లు వివరించారు. అలాగే, హెల్త్ ఆప్టిమైజేషన్ కోసం వలస సమయంలో హిల్సాలో పోషకాలు, ఫ్యాటీ ఆసిడ్స్ విశ్లేషణ పై రూపొందించిన పద్ధతికి పేటెంట్ పొందిన నలుగురిలో ఆరాధ్య శర్మ ఒకరని రాజశేఖర్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా కళాశాల మేనేజ్‌మెంట్, సహచర అధ్యాపకులు డాక్టర్ ఆరాధ్య శర్మను శాలువా కప్పి, పుష్పగుచ్ఛాలతో సన్మానించి అభినందనలు తెలిపారు.



# సంయుక్త కలెక్టర్‌గా అసుతోష్ శ్రీ వాస్తవ బాధ్యతల స్వీకారం




**గుంటూరు నగర ప్రతినిధి, మేజర్ న్యూస్:** బుధవారం ఉదయం 11.00 గంటలకు జిల్లా సంయుక్త కలెక్టర్ గా అశుతోష్ శ్రీవాస్తవ కలెక్టరేట్‌లోని సంయుక్త కలెక్టర్ ఛాంబర్‌లో బుధవారం పదవీ భాద్యతలు స్వీకరించారు. ఇటీవల ప్రభుత్వం నిర్వహించిన బదలీల్లో ఆయన్ను గుంటూరు జిల్లాకు నియమించారు. పదవీ భాద్యతలు స్వీకరించిన అనంతరం జిల్లా సంయుక్త కలెక్టర్ అశుతోష్ శ్రీవాస్తవ జిల్లా కలెక్టర్ ఎస్. నాగలక్ష్మిని మర్యాదపూర్వకంగా కలిశారు. పదవీ భాద్యతల స్వీకార కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి ఎస్ కె. ఖజావలి, గుంటూరు రెవెన్యూ డివిజినల్ అధికారి కె. శ్రీనివాసరావు, కలెక్టరేట్ ఎ.ఓ పూర్ణ చంద్ర రావు , గుంటూరు తూర్పు, పశ్చిమ తాసీల్ధార్లు, సుభానీ, వెంకటేశ్వర్లు, పొన్నూరు తాసిల్ధార్ వెంకటస్వామి, తాడికొండ తాసిల్ధార్ మొహర్ కుమార్, కలెక్టరేట్‌లోని విభాగాధిపతులు, సిబ్బంది పాల్గొన్నారు.

# దోమలద్వారా వ్యాపించే వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి

**– మున్సిపల్ ఆరోగ్యాధికారి డాక్టర్ మువ్వా ఏసుబాబు**

**తెనాలి, మేజర్ న్యూస్ :**



పురపాలక సంఘ ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ మొవ్వ ఏసుబాబు పట్టణంలో జరుగుతున్న ప్రత్యేక పారిశుధ్య పనులను బుధవారం పరిశీలించారు. 17వ వార్డులోని అలీఖాన్ వీధి, కావేటివారి వీధి, మసీదు ఎదురు సందు ప్రాంతాల్లో జరుగుతున్న ప్రత్యేక పారిశుధ్య పనులను మలేరియా సిబ్బందితో కలిసి పరిశీలించారు. పారిశుధ్య నిర్వహణపై శానిటరీ సిబ్బందికి సూచనలు చేశారు. ఆయా ప్రాంతాల్లో మురునీటి కాలువలు శుభ్రం చేయించుట, దోమల నివారణకు యాంటీ లార్వాస్ప్రేయింగ్ చేయించి, దోమల ద్వారా వచ్చు వ్యాధులపై అవగాహన కల్పించేందుకు కరపత్రానలు పంపిణీ చేశారు. కాలువలలో చెత్తాచెదారం వేయవద్దని, తద్వారా మురుగునీటి పారుదలకు ఆటంకం ఏర్పడి దోమలు ఉత్పత్తి అయ్యే అవకాశం ఉందని స్థానికులకు తెలియజేశారు. ఇంటి పరిసర ప్రాంతాలలో నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలని, పూల కుండీలు పనికిరాని టైర్లు కొబ్బరి బోండాలు రోడ్లు వంటి వాటిలో నీరు నిలవ ఉంటే దోమల లార్వా తయారవుతుందని తద్వారా దోమల ఉద్ధృతి పెరుగుతుందని ప్రజలకు వివరించారు. మలేరియా వంటి వ్యాధులు సంక్రమిస్తాయని అందువలన ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కోరారు. కార్యక్రమంలో మలేరియా సబ్ యూనిట్ ఆఫీసర్ శ్రీకంత ఉమాకాంత్, పద్మశాలి పేట పట్టణ ఆరోగ్య అధికారి డాక్టర్ దివివెంకటకిషోర్ కుమార్, ఆరోగ్య విస్తరణాధికారి అందె బాలచంద్రమౌళి, శానిటరీ సెక్రటరీ గుమ్మడి ప్రవీణ కుమారి, శానిటరీ సూపర్వైజర్ మేకా సురేంద్ర బాబు, హెల్త్ అసిస్టెంట్లు సయ్యద్ కరిముల్లా, అలావేణుగోపాల్, సంకాశరత్ బాబు, తదితరులు పాల్గొన్నారు

# గ్రాండ్ పేరెంట్స్ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించిన ఐడిపిఎస్



**నరసరావుపేట మేజర్ న్యూస్ :** నరసరావుపేటలో ఇంటర్నేషనల్ ఢిల్లీ పబ్లిక్ స్కూల్ బుధవారం గ్రాండ్ పేరెంట్స్ దినోత్సవాన్ని నాయనమ్మలు, తాతయ్యలతో కలిసి అత్యంత ఘనంగా మరియు ఆనందంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, ప్రముఖులు పాల్గొని తమ శుభాకాంక్షలు తెలియజేశారు ఈ సందర్భంగా చిన్నారులు నాయనమ్మ, తాతయ్యల వేషధారణలో పాల్గొని ప్రత్యేకంగా రూపొందించిన ర్యాంప్ వాక్ లో తమ ప్రతిభను ప్రదర్శించారు. అలాగే, సరదా ఆటలలో ఉత్సాహంగా పాల్గొని ఆనందాన్ని పంచుకున్నారు. కార్యక్రమంలో మొదటి మరియు రెండవ స్థానాలు సాధించిన వారికి ప్రత్యేకంగా బహుమతులు అందజేయడం జరిగింది ఈ కార్యక్రమం ద్వారా పిల్లల్లో వయసైన వారికి గౌరవాన్ని పెంచడం, కుటుంబ విలువలను గుర్తుచేయడం, తరం తరం మధ్య ప్రేమను బలపరచడం వంటి లక్ష్యాలను సాధించారు ఇలాంటి కార్యక్రమాలు విద్యార్థుల వ్యక్తిత్వ వికాసానికి, సమాజ సంబంధాలను బలోపేతం చేయడానికి ఎంతో ఉపయోగపడతాయని స్కూల్ చైర్మన్ డా. నాగోతు ప్రకాష్ రావు తెలిపారు కార్యక్రమానికి స్కూల్ ప్రిన్సిపాల్ రేఖ ఫులేఖర్ డైరెక్టర్ నాగోతు సవిత మరియు స్కూల్ సిబ్బంది పలువురు హాజరై కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు.

# ఆధునీకరణ సమావేశ మందిరం ప్రారంభం

**గుంటూరు మేజర్ న్యూస్ :** కలక్టరేట్‌లో ఆధునీకరించిన,వీడియో సమావేశ మందిరమును జిల్లా కలెక్టర్ ఎస్. నాగలక్ష్మి సంయుక్త కలెక్టర్ ఏ. భార్గవ్ తేజ తో కలసి ప్రారంభించారు. శాస్త్రోత్తంగా పూజాది కార్యక్రమాలు నిర్వహించి ప్రారంభోత్సవ శిలాఫలకాన్ని ఆవిష్కరించి రిబ్బన్ కత్తిరించి వీసీ హాల్ ను ప్రారంభించారు. అనంతరం సమావేశ మందిరంలో నూతనంగా ఏర్పాటు చేసిన పీఏ సిస్టమ్, వీడియోకాన్ఫరెన్స్ సిస్టమ్, ఫర్నిచర్ ను పరిశీలించారు. కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి ఎన్ ఎస్ కె. ఖాజావలి, ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు ఏపీడబ్ల్యూఐఈడీసీ అనిల్ కుమార్, కలక్టరేట్ ఏ. ఓ పూర్ణచంద్ర రావు, కలక్టరేట్ లోని విభాగాల సెక్షన్ పర్యవేక్షకులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.





# ఎస్‌సి, ఎస్‌టి కమిషన్ దళితులకు కాపరి

(మొదటి పేజీ తరువాయి)

మనిషిగా చూడలేని సమాజంలో బ్రతకటం కంటే చావటం మేలని డా. బి.ఆర్. అంబేద్కర్ పేర్కొన్నారని తెలిపారు. చట్టాల అమలుకు అగ్రవర్ణ రాజకీయ నాయకులు ఆటంకంగా నిలుస్తున్నారని ఆయన పేర్కొన్నారు. విద్యకోసం, హక్కుల పరిరక్షణ కోసం, సబ్ ప్లాన్ నిధులు ఉపయోగించటం కోసం, బాధిత కుటుం బాలను ఆదుకోవటం కోసం న్యాయ పోరాటం చేస్తున్నామని ఆయన వివరించారు. దళిత బహుజన ఫ్రంట్ కార్యక్రమాలు తెలంగాణ దళిత సమాజంలో అత్యంత చైతన్య వంతంగా జరుగుతున్నాయని బక్కి వెంకటయ్య వివరించాడు. రాజ్యాంగ హక్కులు, చట్టాలు పరిరక్షణ పోరసం దళితులు సంఘటితంగా పోరాటానికి సన్నద్ధం కావాలని ఆయన పిలుపు నిచ్చారు. సభలో పాల్గొన్న మాజీ మంత్రి మాణిక్య వం ప్రసాద్ మాట్లాడుతూ దేశం లో అగ్రకుల ఉన్మాదులు ప్రైవేటు సైన్యాలుగా ఏర్పాటై ప్రతిరోజా ఏదోవక ప్రాంతంలుగ ప్రాంతంలో దళితులపై దాడులకు పాల్పడుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. దేశంలో అందరికీ సమాన న్యాయం లేనందునే అణగారిన వర్గాలపై దారుణాలు జరుగుతున్నాయని




ఆయన ఆవేదన వ్యక్తం తీశారు.సభాకు దళిత బహుజన ఫ్రంట్ వ్యవస్థాపక అధ్యక్షులు కొరివి వినయ కుమార్ అధ్యక్షత వహించి మాట్లాడారు. సభలో తెలంగాణ ఎస్.సి., ఎస్.టి. కమీషన్ చైర్మన్ చీతుల మీదుగా వందమంది దళిత నాయకులకు 'పల్లెవీర్' అవార్డును అందజేశారు. సభ అనంతరం కమీషన్ ఛైర్మన్ బక్కి వెంకటపయ్యను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో దళిత బహుజన ఫ్రంట్ జాతీయ నాయకులు మేళం భాగ్యరావు, జాతీయ కార్యదర్శి పి.శంకర్, హై కోర్టు మాజీ జీ.పి. తాటిపర్తి బాలాస్వామి, ఇండియన్ లాయర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు జి. శాంతకుమార్, ఎ.సి. ఆ న్యాయకళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ గురువయ్య, రిటైర్డ్ డి.ఎస్.పి. కె. రవి కుమార్, ఎస్.బి.ఐ. ఎస్.సి, ఎస్.టి, ఉద్యోగుల సంఘం రాష్ట్రం అధ్యక్షులు మేడికొండ సునీల్, రాష్ట్ర బాడ్జెట్ వాచ్ కార్యదర్శి అల్లడి దేవకుమార్, వి.సి.కె. పార్టీ రాష్ట్ర అధ్యక్షులు ఎన్. జె. విద్యాసాగర్, చుండూరు దళిత బాధిత పోరాట కమిటి అధ్యక్షులు బాలాది మోజెస్, దళిత హక్కుల పరిరక్షణ సమితి అధ్యక్షులు నీలం నాగేంద్ర, రైల్వే ఎస్.సి, ఎస్.టి ఉద్యోగుల రాష్ట్ర కార్యదర్శి, నంగారభేరి వ్యవస్థాపక అధ్యక్షులు బాణావత్ కృష్ణ నాయక్, కె. వి. పి. స్. రాష్ట్ర కార్యదర్శి ఆంధ్ర మాల్యాద్రి, ల్యాంప్ ఆర్గనైజేషన్ డైరెక్టర్ కొండపల్లి సాల్మన్ పాల్, మట్టా బాబు, డి బిఎఫ్ తెలంగాణ అధ్యక్షులు రౌతు రమేష్, మెట్ల శంకర్, చుంచు రాజేంద్ర, దాసరి ఎగొండ స్వామి, దేవసోత్ చంద్ర నాయక్, పి.బాలు, భూపతి సునీల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



# శాస్త్ర, విజ్ఞానాభివృద్ధికి తోడ్పడిన డాక్టర్ కాంత్

(మొదటి పేజీ తరువాయి)

తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ పాల్గొన్నారు. కార్యక్రమంలో కేంద్ర ఆర్థిక మంత్రిత్వశాఖ ఆర్థిక సేవల విభాగం సెక్రటరీ నాగరాజు మద్దిరాల, డాక్టర్ యలవర్తి నాయుడమ్మ సైన్స్ అండ్ టెక్నాలజీ ఫౌండేషన్ అధ్యక్షుడు యడ్లపాటి రఘునాధబాబు, జాతీయ చర్మ పరిశోధనా సంస్థ ముఖ్య కార్యదర్శి డాక్టర్ స్వర్ణ వి.కాంత్ పాల్గొన్నారు. సభలో డాక్టర్ యలవర్తి నాయుడమ్మ చిత్రపటానికి తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. డాక్టర్ యలవర్తి నాయుడమ్మ స్మారక అవార్డును తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ కేంద్ర ఆర్థిక మంత్రిత్వశాఖ ఆర్థిక సేవల విభాగం సెక్రటరీ నాగరాజు మద్దిరాలకు ప్రదానం చేశారు. ఈ సంధర్భంగా జరిగిన సభలో తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ మాట్లాడుతూ శాస్త్రవిజ్ఞానాన్ని గ్రామీణులకు చేరువచేసిన ప్రజల శాస్త్రవేత్త డాక్టర్ యలవర్తి నాయుడమ్మ అవార్డును ఆర్థికరంగంలో పీపుల్స్ అడ్మినిస్ట్రేటర్‌గా గుర్తింపును పొందిన మద్దిరాల నాగరాజు బహూకరించటం సముచితమన్నారు. వికసిత్ భారత్‌కు వెన్నెముక అయిన ఆర్థికరంగంలో నాగరాజు, పరిపాలనను ప్రజల వద్దకు తీసుకెళ్లారని చెప్పారు. త్రిపుర రాష్ట్రానికి ఉపముఖ్యమంత్రి/ఫైనాన్స్ మంత్రిగా ఉన్నపుడు ఆ రాష్ట్ర ఫైనాన్స్ కార్యదర్శిగా ఉన్న నాగరాజుతో బడ్జెట్ రూపకల్పనలో అనుభవాన్ని ఈ సందర్భంగా గవర్నర్ గుర్తుచేసుకున్నారు. అవార్డు గ్రహీత కేంద్ర ఆర్థిక మంత్రిత్వశాఖ ఆర్థిక సేవల విభాగం సెక్రటరీ నాగరాజు మద్దిరాల మాట్లాడుతూ భారతదేశం ఆధునికతను సంతరించుకుంటున్న రోజుల్లో డాక్టర్ నాయుడమ్మ తన పరిశోధనలు,




ఆవిష్కరణల ప్రయోజనాలను పరిశ్రమలకే కాకుండా సమాజానికి ఉపయోగపడేలా చేశారని చెప్పారు. సైన్స్ ను గ్రామాలు, రైతులు, సామాన్యుల వద్దకు తీసుకెళ్లటం ఆయన విశిష్టతగా అన్నారు. ఐటీవలి కాలంలో మన గ్రామీణ భారతదేశం గొప్ప ప్రతిభను చాటిందన్నారు. రైతులకు వ్యవసాయ రుణాలు రూ.23 లక్షల కోట్లకు పైగా, 7 కోట్ల కిసాన్ క్రెడిట్ కార్డులతో రూ.10 లక్షల కోట్ల రుణం అందినట్టు తెలిపారు. 84 లక్షలకు పైగా ఎస్‌హెచ్ గ్రూపులకు రూ.3 లక్షల కోట్ల రుణాలు అందటం గ్రామీణ పారిశ్రామికతకు నిదర్శనంగా చెప్పారు. దేశంలోని ఎంఎస్‌ఎంఈలు 11 కోట్లమందికి పైగా ఉపాధిని కల్పిస్తూ వికసిత్ భారత్‌కు ఇంజిన్లుగా ఉన్నాయన్నారు. అలాగే డిజిటల్ మౌలిక వసతులు వికసిత్ భారత్‌కు పునాదిగా నాగరాజు చెప్పారు. యూపీఐ ప్రతి నెలా బిలియన్లకొద్దీ లావాదేవీలను చేస్తోందని గుర్తుచేశారు. ఈ డిజిటల్ నిర్మాణం కేవలం జాతీయ విజయం మాత్రమే కాదనీ, ప్రపంచానికి ఒక నమూనాగా వివరించారు. వీటన్నిటికీ భారతీయ వాణిజ్యబ్యాంకులు వెన్నుదిగా ఉన్నాయని చెప్పారు. జాతీయ చర్మ పరిశోధనా సంస్థ ముఖ్య కార్యదర్శి డాక్టర్ స్వర్ణ వి.కాంత్ మాట్లాడుతూ డాక్టర్ నాయుడమ్మను 'నేషన్



బిల్డర్'గా అభివర్ణించారు. దేశంలోని 37 జాతీయ పరిశోధనశాలలకు అధిపతిగా చేసిన నాయుడమ్మ తమందరికీ ఎంతో స్పూర్తిగా చెప్పారు. విదేశాలు టారిఫ్‌లు పెంచిన నేపథ్యంలో ఎగుమతులు ప్రధానమైన తోలు పరిశ్రమలో 2030 నాటికి 50 బిలియన్ డాలర్ల వృద్ధి నిజంగా మాకు సవాలుగా చెబుతూ నాయుడమ్మ చూపిన బాటలో అధిగమనిస్తామని ధీమావ్యక్తంచేశారు. సభలో తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ, డాక్టర్ యలవర్తి నాయుడమ్మ , కేంద్ర ఆర్థిక మంత్రిత్వశాఖ ఆర్థిక సేవల విభాగం సెక్రటరీ నాగరాజు మద్దిరాల బయోగ్రఫీ పై రూపొందించిన వీడియో లఘు చిత్రాన్ని ప్రదర్శించారు. ఫౌండేషన్ వైస్‌చైర్మన్ కొత్త సుబ్రహ్మణ్యం నాయుడమ్మ విశిష్టతను తెలియజేశారు. డాక్టరు యలవర్తి నాయుడమ్మపై విద్యార్థులకు నిర్వహించిన వ్యాసరచన పోటీల్లో విజేతలకు తెలంగాణ రాష్ట్ర గవర్నర్ గౌరవనీయులు జిష్ణుదేవ్ వర్మ బహుమతులు, సర్టిఫికెట్లను బహూకరించారు. తొలుత తెనాలి విచ్చేసిన తెలంగాణ రాష్ట్ర గవర్నర్ గౌరవనీయులు జిష్ణుదేవ్ వర్మ కు తెనాలి రామకృష్ణ కవి కళాక్షేత్రం వద్ద తెనాలి సబ్ కలెక్టర్ సంజనా సింహా పుష్పగుచ్ఛం అందించి స్వాగతం పలికారు.

## ఆటో డ్రైవర్లకు రూ.15 వేలు సాయం ప్రకటించిన సీఎం

- దసరా కానుకగా డ్రైవర్ల ఖాతాల్లోకి జమ
- హర్షం వ్యక్తం చేస్తున్న ఆటో డ్రైవర్లు
- అనంతపురం సభలో ప్రకటించిన చంద్రబాబు

గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో

ఏపీలోని ఆటో డ్రైవర్లకు సీఎం నారా చంద్రబాబు నాయుడు దసరా కానుక ప్రకటించారు. ఆటో డ్రైవర్లకు రూ.15000 ఆర్థిక సాయం అందించనున్నట్లు ప్రకటించారు. వాహనమిత్ర కింద రాష్ట్రంలోని ఆటో డ్రైవర్లకు ప్రతి ఏటా రూ.15000 అందిస్తామని సీఎం చంద్రబాబు ప్రకటించారు. ఈ ఏడాది దసరా రోజున రూ.15000 ఇస్తామని అనంతపురం సభలో ప్రకటించారు. అలాగే రూ.2.5 లక్షల ఆరోగ్య బీమా సౌకర్యం కల్పిస్తామని ప్రకటించారు. ఎన్డీఏ ప్రభుత్వం అనంతపురంలో సూపర్ సిక్స్ సూపర్ హిట్ సభను నిర్వహించింది. ఈ సభకు హాజరైన సీఎం చంద్రబాబు ఆటో డ్రైవర్ల సంక్షేమం కోసం వాహనమిత్ర కింద ఏటా రూ.15 వేలు అందిస్తామని ప్రకటించారు. మరోవైపు ఏపీలో స్త్రీ శక్తి పథకంలో భాగంగా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సదుపాయం కల్పిస్తున్న సంగతి తెలిసిందే. ఉచిత బస్సు పథకం అమలుతో ఆర్టీసీ బస్సుల్లో ఆక్యుపెన్సీ పెరిగింది. మహిళా ప్రయాణికుల సంఖ్య భారీగా పెరిగింది. దీంతో తమ ఉపాధికి గండి పడిందని ఆటో డ్రైవర్లు వాపోతున్నారు. ఉచిత బసు పథకం అమల్లోకి వచ్చిన తర్వాత ఆటోలకు గిరాకీ తగ్గిందని.. తమ కుటుంబాలను పోషించుకోవటం భారంగా మారిందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పలుచోట్ల నిరసన కార్యక్రమాలు కూడా నిర్వహించారు. ప్రభుత్వమే తమను ఆదుకోవాలని ఆటో డ్రైవర్లు కోరుతూ వచ్చారు. ఈ నేపథ్యంలోనే సీఎం చంద్రబాబు నిర్ణయం తీసుకున్నారు.

## అంతర్జాతీయ స్థాయి విద్యా కేంద్రంగా ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం

(మొదటి పేజీ తరువాయి)

కొనసాగుతున్నాయి. వందల సంఖ్యలో ఐసిటి తరగతి గదులు అందుబాటులో ఉన్నాయి.

**నాక్ ఏ ప్లస్ గ్రేడ్ :**

ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయ విద్యార్థులు, పరిశోధకులు, బోధనేతర సిబ్బంది సమిష్టి కృషి మరియు సాధించిన ప్రగతి ఆధారంగా టైర్ టు విభాగంలో 2024 లో 3.6 స్కోర్‌తో నాక్ ఏ ప్లస్ గ్రేడ్ ను సాధించింది. ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో చెప్పులు లేని నడక అంశంలో గిన్నిస్ వరల్డ్ రికార్డ్ లో చోటు దక్కించుకుంది. జాతీయ సంస్థలు, ప్రైవేటు విశ్వవిద్యాలయాలతో పోటీపడుతూ ప్రతి ఏటా వివిధ రంగాలకు చెందిన నిష్ణాతులతో విద్యార్థులకు వృత్తి నైపుణ్యం మరియు ఉపాధి కల్పనకు సంబంధించిన శిక్షణ తరగతులు నిర్వహించడం జరుగుతుంది. దీనిలో భాగంగా గత విద్యా సంవత్సరం సుమారు 500కు పైగా విద్యార్థులు వివిధ ప్రతిష్టాత్మక సంస్థలలో ఉద్యోగ అవకాశాలు పొందారు. జాతీయ విద్యా విధానంకు అనుగుణంగా వేగవంతముగా మారుతున్న సాంకేతిక అభివృద్ధిలో భాగంగా విద్యార్థులలో మరింత నైపుణ్యాన్ని పెంచడానికి రాష్ట్ర ప్రభుత్వం ఆలోచనలకు అనుగుణంగా విశ్వవిద్యాలయంలో క్వాంటం మిషన్ ను ఏర్పాటు చేయడం జరిగింది. పారిశ్రామిక అవసరాలకు అనుగుణంగా విద్యా విషయక అంశాలను అభివృద్ధి చేసేందుకు వీలుగా సుమారు 15 జాతీయ అంతర్జాతీయ సంస్థలతో ఈ ఏడాది అవగాహన ఒప్పందాలు కుదుర్చుకుంది. సమర్థవంతమైన నిర్వహణ, ప్రతిభ ఆధారంగా యూనివర్సిటీ రూసా కేంద్రాన్ని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నోడల్ సెంటర్ గా గుర్తించింది. ఈ నిధుల ద్వారా వివిధ పరిశోధన కు సంబంధించిన ప్రాజెక్టులకు నిధులు మంజూరు చేయడం జరిగింది. విశ్వవిద్యాలయ నిధులతో పాటు రూసా నిధులను పూర్తిస్థాయిలో వినియోగించుకొని పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం మరియు పలు పరిశోధన పరికరాలను కొనుగోలు చేయడం జరిగింది. అదేవిధంగా హబ్ సెంటర్ మరియు వసతి గృహాల నిర్మాణం చేపట్టారు.

**విద్యార్థులకు మెరుగైన సదుపాయాలు :**

రెండు ఎకరాల విస్తీర్ణంలో అరుదైన ఔషధ మొక్కల పెంపకం జరుగుతుంది. వందల సంఖ్యలో మెడికల్ ప్లాంట్స్ ను అభివృద్ధి చేస్తున్నారు. మూడు ఎకరాల విస్తీర్ణంలో ఆర్గానిక్ వెజిటేబుల్ గార్డెన్ ద్వారా కూరగాయలు పండిస్తున్నారు. వాటిని వసతి గృహాలలో ఆహార పదార్థాలు తయారీలో వినియోగిస్తున్నారు. కేంద్ర ప్రభుత్వం సౌజన్యంతో 2 మెగా వాట్స్ తో సోలార్ పవర్ జనరేటింగ్ స్టేషన్ను మరియు బయోగ్యాస్ ప్లాంటును నెలకొల్పారు. దివ్యాంగులు, మహిళలు, వయోవృద్ధులను దృష్టిలో పెట్టుకొని బ్యాటరీ ఆపరేటెడ్ వెహికల్స్‌ను ఏర్పాటు చేశారు. ప్రతి విద్యార్థి పురోగతి సాధించే దిశగా ప్రణాళికలు రూపొందించారు. దానిలో భాగంగా ప్రతిభావంతులైన విద్యార్థులకు ప్రత్యేక బహుమతులు అవార్డులను అందిస్తున్నారు. వివిధ క్రీడాంశాలలో ప్రతిభ కనబ రిచిన విద్యార్థులకు అదనంగా మార్కులు, నగదు పురస్కారాలను అందిస్తు న్నారు. మెడికల్ నిధి, యాక్సిడెంట్ ఇన్సూరెన్స్ కవరేజ్ వంటి సదుపాయాలు కల్పిస్తు న్నారు. పరిశోధకులకు యూనివర్సిటీ రీసెర్చ్ ఫెలోషిప్ను అందజేస్తున్నారు.

**పూర్వ ఉపకులపతులు హాజరు...**

ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం ఉపకులపతులు గా విశిష్ట సేవలు అందించిన పలువురు వ్యవస్థాపక దినోత్సవాన్ని పురస్కరించుకొని ప్రొఫెసర్ డి. రామకోటయ్య, ప్రొఫెసర్ సి.వి. రాఘవులు, ప్రొఫెసర్ ఎల్. వేణుగోపాల్ రెడ్డి, ప్రొఫెసర్ వి. బాల మోహన్ దాస్, ప్రొఫెసర్ వై. ఆర్. హరగోపాల్ రెడ్డి, ప్రొఫెసర్ ఏ. రాజేంద్రప్రసాద్ తదితరులు హాజరుకానున్నారు.

# రాజధాని ప్రాంతంలో వసతి సమస్య పరిష్కారం

**– జిల్లా ఎస్పీ సతీష్ కుమార్**



**గుంటూరు జిల్లా క్రైమ్, మేజర్ న్యూస్ :** రాజధాని ప్రాంతంలో ఇతర జిల్లాల నుండి విధులు నిర్వహించడానికి హాజయ్యే పోలీస్ సిబ్బంది యొక్క వసతి సదుపాయాల సమస్య పరిష్కారం చేస్తున్నట్లు గుంటూరు జిల్లా ఎస్పీ సతీష్ కుమార్ తెలిపారు. తుళ్లూరు గ్రామంలో CRDA అనుమతితో ఉపయోగంలోని NAC కార్యాలయాన్ని పోలీసు సిబ్బంది వసతి కోసం పునరుద్ధరించినారు. బుధవారం ఎస్పీ చేతుల మీదుగా ప్రారంభించి, వినియోగం కొరకు పోలీస్ సిబ్బందికి అందించడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ... సిఆర్డిఏ మరియు తుళ్లూరు పోలీస్ స్టేషన్ పరిధిలో బందోబస్తు మరియు భద్రతా విధులు నిర్వర్తించడానికి ఇతర జిల్లాల నుండి మరియు బెటాలియన్ల నుండి వచ్చే పోలీస్ సిబ్బంది యొక్క తాత్కాలిక నివాసానికి కొత్త వసతి సముదాయం ఏర్పాటు చేయడం జరిగింది.

ఇప్పటి వరకు ఉపయోగిస్తున్న నివాస సముదాయం సరిపోకపోవడంతో, సిఆర్డిఏ అధికారుల అనుమతితో వినియోగంలో లేని NAC కార్యాలయాన్ని తీసుకొని ఆధునికీకరణ చేయించడం జరిగింది. ఐటీ శాఖ మంత్రి కార్యాలయం సహకారంతో CSR నిధుల క్రింద 10 లక్షల వ్యయంతో పునరుద్ధరణ చేయడం జరిగింది. సుమారు 100 మంది పోలీస్ సిబ్బందికి సౌకర్యవంతంగా ఉండేలా ప్లంబరింగ్ మరియు ఎలక్ట్రికల్ పనులు, బాత్రూమ్‌లు, వసతి గదులు సిద్ధం చేయడం జరిగిందని ఎస్పీ సతీష్ కుమార్ వివరించారు. వసతి కేంద్రం సిద్ధం చేయడంలో విశేష కృషి చేసిన అధికారులు జిల్లా అదనపు ఎస్పీ (L&O) ATV రవికుమార్, నార్త్ డిఎస్పీ మురళీకృష్ణ, తుళ్లూరు డిఎస్పీ మురళీకృష్ణ, తాడేపల్లి సిఐ వీరేంద్రబాబు, కానిస్టేబుల్ జోషఫ్, హోంగార్డు జానీ బాషాలను ఎస్పీ ఎస్పీ అభినందించి ప్రశంసా పత్రాలు అందజేశారు. అదనంగా మందడం గ్రామంలో మరొక 100 మందికి వసతి ఏర్పాటు చేసిన తుళ్లూరు డిఎస్పి మురళీకృష్ణను ఎస్పీ అభినందించారు. కార్యక్రమంలో తుళ్లూరు సిఐలు కొంకా శ్రీనివాసరావు, అంజయ్య, ట్రాఫిక్ సీఐలు కోటేశ్వరరావు, నరేష్, తాడేపల్లి ఎస్సై ప్రతాప్, పాల్గొన్నారు.

# చెట్ల పెంపకంపై మై బడ్డీ గ్రీన్ డ్రైవ్



**నరసరావుపేట రూరల్ మేజర్ న్యూస్ :** స్థానిక కేసానుపల్లి లోని ఈశ్వర్ ఇంజనీరింగ్ కళాశాలలో చెట్ల పెంపకం పై మెగా మై బడ్డీ గ్రీన్ డ్రైవ్ 2025 ను నిర్వహించినట్లు, రోటరీ క్లబ్ నరసరావుపేట ప్రెసిడెంట్ షేక్. కరీమ్ మొహిద్దీన్ తెలియచేశారు ఈ చెట్ల పెంపకం పై డ్రైవ్ నకు ముఖ్య అతిథులుగా అఫ్ రోటరీ క్లబ్ ఇంటర్నేషనల్ డిస్ట్రిక్ట్ 3150 గవర్నర్ డా. యస్. వి. రామ్ ప్రసాద్ మరియు పల్నాడు జిల్లా ఫారెస్ట్ ఉన్నతాధికార కె. అశోక్ కుమార్ విచ్చేసి ఈ కార్యక్రమాన్ని ఘనంగా ప్రారంబించినారు ముఖ్య అతిధి అయిన డా. యస్. వి. రామ్ ప్రసాద్ మాట్లాడుతూ చెట్లను పెంచడం ద్వారా పర్యావరణాన్ని పరిరక్షించడం సాధ్యమవుతుందన్నారు. అభివృద్ధి పేరుతో నరికివేతకు గురి అవుతున్న మహావృక్షాలు లేని లోటు తీర్చలేనిదని, వాటి స్థానంలో వెసులుబాటు ఉన్న చోట మొక్కలను నాటి వాటిని మహా వృక్షాలుగా మలిచేలా బాధ్యతను తీసుకుంటామని విద్యార్థులచే ప్రతిజ్ఞ చేయించారు మొక్కలను పెంచి పర్యావరణాన్ని కాపాడడం అనేది మనం భవిష్యత్ తరాలకు ఇచ్చే ఆస్తి అని, మొక్కలను నాటడమే కాకుండా వాటిని సంరక్షించే భాద్యత కూడా ప్రతి ఒక్కరు తీసుకోవాలని పల్నాడు జిల్లా ఫారెస్ట్ ఉన్నతాధికారి కె. అశోక్ కుమార్ తెలిపారు రోటరీ క్లబ్ నరసరావుపేట అధ్వర్యంలో ఫారెస్ట్ డిపార్ట్మెంట్ పల్నాడు వారి సహకారంతో 11 వేల మొక్కలలో కొన్నింటిని ఈశ్వర్ ఇంజనీరింగ్ కళాశాల నందు నాటి 1600 మొక్కలను విద్యార్థులకు పంపిణీ చేసామని రోటరీ క్లబ్ నరసరావుపేట ప్రెసిడెంట్ షేక్. కరీం మోహిద్దీన్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఛైర్మన్ షేక్. మీరావలి , కళాశాల ప్రిన్సిపల్ డా. జి. నాగమల్లేశ్వర రావు , మేనేజింగ్ డైరెక్టర్ డా. షేక్. మస్తాన్ షరీఫ్ , కళాశాల ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ షేక్. నజీమా , యన్. యస్. యస్. అధికారి . హెచ్. గంగాధర్ రావు రెడ్ క్రాస్ కిరణ్ , రోటరీ క్లబ్ సభ్యులు పి. జి. డి. అన్నే రత్న ప్రభాకర్ పి. జి. డి. తాళ్ళ రాజశేఖరరెడ్డి, అసిస్టెంట్ గవర్నర్ రాఘవయ్య, సింగరావు ఏం. సుబ్బారావు, పున్నారావు, జె. రాధా కృష్ణ, పి. రమేష్, ఏం. వెంకేటేశ్వర రావు, షేక్. జిలాని మాలిక్, ఆర్. శ్రీనివాసరావు, పి. కృష్ణారావు, అత్చ్యుతరావు,ఎం. సుమిత్ర, ఈశ్వర్ కళాశాల ఉపాద్యాయులు మరియు విధ్యార్థులు పాల్గొన్నారు.

# కానిస్టేబుల్ పోస్టులకు ఎంపికైన ఎస్ ఎస్ ఎన్ కళాశాల విద్యార్థులు






**నరసరావుపేట మేజర్ న్యూస్ :** ఇటీవల రాష్ట్ర పోలీస్ శాఖ నిర్వహించిన కానిస్టేబుల్ నియామక పరీక్షల్లో ఎంపికైన స్థానిక శ్రీ సుబ్బరాయ & నారాయణ కళాశాల 15 మంది విద్యార్థులు పోలీస్ కానిస్టేబుల్ పోస్టులకు, ఒకరు సి ఐ ఎస్ ఫ్ కానిస్టేబుల్ పోస్టుకు, ఒకరుగా విజయవంతంగా ఎంపికయ్యారని కళాశాల ప్రిన్సిపల్ సుధీర్ ఒక ప్రకటనలో తెలియచేశారు. ఈ గర్వకారణమైన విజయాన్ని పురస్కరించుకుని, ఎంపికైన వారికి కళాశాల ఆడిటోరియం లో సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ప్రధాన అతిథిగా పల్నాడు జిల్లా ఎస్పీ శ్రీనివాసరావు హాజరై, ఎన్ సి సి కేడేట్ల నుండి గౌరవ వందనం స్వీకరించి, ఎంపికైన విద్యార్థులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమానికి ప్రధాన అతిథిగా విచ్చేసిన పల్నాడు జిల్లా ఎస్పీ శ్రీనివాసరావు మాట్లాడుతూ నేటి యువత చెడు వ్యసనాలకు బానిసలు అయిపోతున్నారని, విద్య కన్నా సమాజానికి హానికరమైన విషయాలలో ఎక్కువ జోక్యం చేసుకుంటున్నారని అన్నారు. మద్య పానం, ధూమపానం, గంజాయు లాంటి మత్తు పదార్థాలకు బానిసలు అయి జీవితాలను అర్ధాంతరగా చాలిస్తున్నారని అన్నారు. విద్యపై దృష్టి సారించి లక్ష్యాన్ని చేరుకోవడానికి ఒదిగి ఎదగాలని పేర్కొన్నారు. రానున్న రోజులలో పేరుతొ ఎస్పీ ఆఫీసులో స్కూలు మరియు కళాశాలల విద్యార్థినీ విద్యార్థులకు ఒక రోజు ఉదయం నుండి సాయంత్రం వరకూ శారీరక, మానసిక శిక్షణా, పోలీసు వారి విధులు, వారు ఉపయోగించే ఆయుధాలు వారి యొక్క ఉపయోగాలు తెలియచేడం జరుగుతుందని తెలియచేశారు. ఎంపికైన ఎన్ సి సి కేడట్లను మరియు స్టూడెంట్ ల ప్రతి ఒక్కరి స్థితి గతులను మరియు వారి గ్రామాల పరిస్థితులు తెలుసుకొని ఎలా మెలగాలో తెలియచేశారు. ఈ కార్యక్రమానికి అతిథిగా 23 ఆంధ్రా బెటాలియన్ ఎన్ సి సి హవల్దార్. షంషేర్ సింగ్ పాల్గొన్నారు. ఎంపికైన విద్యార్థుల కృషిని ప్రశంసిస్తూ, ఇది ఇతర విద్యార్థులకు ప్రేరణగా నిలుస్తుందని ఈ గొప్ప విజయం కళాశాలకు గర్వకారణం అని కళాశాల ప్రెసిడెంట్ . కపలవాయి విజయకుమార్ తెలియచేశారు. విద్యార్థులు పోలీస్ శాఖలో చేరడం ఒక సామాజిక బాధ్యతతో కూడిన విషయం అని, భవిష్యత్తులో విద్యార్థులు మరిన్ని ప్రభుత్వ ఉద్యోగాల్లో చేరేందుకు కళాశాల నుండి పూర్తి మద్దతు ఉంటుందని కళాశాల సెక్రటరీ & కరస్పాండెంట్ మరియు నరసరావుపేట మాజీ మున్సిపల్ చైర్మన్ నాగసరపు సుబ్బరాయ గుప్తా పేర్కొన్నారు. విద్యార్థులు ఎంపికవడానికి కళాశాల ఎన్ సి సి ఆఫీసర్ మేజర్ ఎస్ రామ కృష్ణ రాజు చక్కటి శిక్షణ ఇచ్చారని కార్యక్రమానికి విచ్చేసిన వక్తలు ప్రశంసించారు. ఈ సందర్భంగా ఎంపికఅయిన వారిని కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డా. పి శ్రీనివాస సాయి, పొలిటికల్ సైన్స్ డిపార్ట్మెంట్ ఇంచార్జ్ ఎం. అనిల్ కుమార్ అధ్యాపకులు అభినందించారు.


# ముప్పాళ్ళలో యూరియా కొరతపై అధికారులు ఆరా




**సత్తెనపల్లి మేజర్ న్యూస్ :** జిల్లా కలెక్టర్ అరుణ్ బాబు ఆదేశాల మేరకు ముప్పాళ్ళ మండల యూరియా పంపిణీ పర్యవేక్షణ కమిటీ సభ్యులైన ముప్పాళ్ళ మండల ప్రత్యేక అధికారి రామారావు, ముప్పాళ్ళ ఎంపీడీవో పి రత్నం, తహసీల్దార్ జి నగేష్, మండల వ్యవసాయ అధికారి ఎస్ శ్రీధర్ రెడ్డిలు మండలంలోని తొండపి, మాదల గ్రామాలను సందర్శించారు. మండలంలో సాగులో ఉన్న విస్తీర్ణమునకు సరిపడా యూరియా నిల్వలు ఉన్నాయా... మండలంలో ఇక ముందు సాగుచేయు పంటలకు ఎలాంటి యూరియా కొరత లేదని రైతులకు అవగాహన కల్పించారు. అదేవిధంగా నానో యూరియా వాడకంపై రైతులకు అవగాహన కల్పించారు. మండలంలోని ఏ బి ఎఫ్ ఎస్ సి ఎస్, పిఎసిఎస్, ప్రైవేట్ డీలర్ల ద్వారా యూరియాను రైతులకు అందుబాటులో ఉంచడం జరిగిందని తెలియజేశారు. కాగా గ్రామస్థాయి యూరియా పంపిణీ పరిరక్షణ కమిటీ సభ్యులైన గ్రామ అగ్రికల్చర్ అసిస్టెంట్ లేక గ్రామ హార్టికల్చర్ అసిస్టెంట్, మహిళా పోలీసు, గ్రామ రెవెన్యూ అధికారులను ఆయా గ్రామాలలో ఇప్పటివరకు సాగు అయినటువంటి వివిధ పంటల వివరాలను నమోదు చేసి ఒక నివేదిక ఇవ్వవలసిందిగా వారు కోరారు.


# తప్పుల తడకగా రేషన్ కార్డులు

**– ఉచితంగా సరిచేసి ఇవ్వాలని సిపిఎం డిమాండ్**



Government of Andhra Pradesh / ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం
Consumer Affairs, Food & Civil Supplies Department
వినియోగదారుల వ్యవహారాలు, ఆహార మరియు పౌరసరఫరాల శాఖ
National Food Security Act, 2013 / జాతీయ ఆహార భద్రతా చట్టం, 2013
RICE CARD / రైస్ కార్డు

| | |
|---|---|
| బియ్యం కార్డు రకం | STATE/PHH |
| బియ్యం కార్డు నెం. | 2812481775 |
| కుటుంబ పెద్ద పేరు | షేక్ అదిం బి |
| పుట్టిన తేది /వయస్సు | 01-01-1985/40 సం. |
| కుటుంబ పెద్ద లింగం | Female / ఆడ |
| కుటుంబ సభ్యులు | 4 |
| దుకాణం ఐడి | 0712050 |



కుటుంబ సభ్యుల వివరాలు

| సంఖ్య | సభ్యుని పేరు | పుట్టిన తేది / వయస్సు | లింగము | కుటుంబపెద్దతో సంబంధము |
|---|---|---|---|---|
| 02 | షేక్ నాగూర్ బాష | 23-02-2012/13 | మగ | కొడుకు |
| 03 | షేక్ ఈసుబ్ అలీ | 17-10-1981/43 | మగ | కొడుకు |
| 04 | షేక్ నజీర | 08-10-2009/15 | ఆడ | మనుమరాలు |

శాశ్వత చిరునామా : డోర్ నంబర్ 3-335385, ఆత్మకూరు, గుంటూరు, ఆంధ్ర ప్రదేశ్

V10665383

Toll Free Helpline 1967

తహసిల్దార్ కార్యాలయం: మంగళగిరి

**మంగళగిరి, మేజర్ న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల జారీ చేసిన కొత్త స్మార్ట్ రేషన్ కార్డులలో చాలామంది పేర్లు తప్పుల తడకలుగా ఉన్నాయని వెంటనే వాటిని ఉచితంగా సరి చేసి ఇవ్వాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వై. నేతాజీ డిమాండ్ చేశారు. మండలంలోని ఆత్మకూరు గ్రామంలో సిపిఎం నేతలు కార్డుల పంపిణీ ని పరిశీలించి బాధితులతో మాట్లాడారు. తప్పులు గా కార్డులు ఇస్తున్నారని వారు వాపోయినట్లు చెప్పారు. కూతురు మనవరాలుగా.. భర్త కొడుకుగా.. వరుసలు మార్చి ముద్రించారని తెలిపారు. కొంతమందికి ఆధార్ కార్డులో ఉన్న వయసు కంటే తక్కువగా ఎక్కువగా ముద్రించారన్నారు. ఈ తప్పులు వల్ల భవిష్యత్తులో ప్రభుత్వ ద్వారా వచ్చే వివిధ సంక్షేమ పథకాల్లో ఈ చిన్న తప్పిదాలను చూపి సంక్షేమ పథకాలు నిలిపివేసే అవకాశం ఉందని , దీనిని సరి చేయాలని కార్డు మీద ఉన్న టోల్ ఫ్రీ నెంబర్ కు ఫోన్ చేస్తే స్పందించటం లేదన్నారు. సచివాలయ అధికారుల దగ్గరికి వెళితే ఫీజు చెల్లించి తప్పులను సరిచేసి మరో కొత్త కార్డు ఇస్తామనీ అనడం సరికాదన్నారు. ఈ సేవ వద్దకు వెళ్లి అప్లికేషన్ అడిగితే ఇంత వరకు అలాంటి అప్లికేషన్లు రాలేదు అని చెబుతున్నారని ఆత్మకూరు లోని కార్డుదారులు సిపిఎం పర్యాటక బృందం నాయకుల వద్ద వెళ్ళబుచ్చారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి వై. నేతాజీ మాట్లాడుతూ గత ప్రభుత్వం ఇచ్చిన రేషన్ కార్డులను తీసివేసి కొత్తగా కూటమి ప్రభుత్వం ఇస్తున్న స్మార్ట్ కార్డుల్లో ఉన్న తప్పులను సరిచేసి ఇవ్వాల్సిన బాధ్యత ప్రభుత్వానిది, కానీ ఆ తప్పులను సరి చేసుకోమని ప్రజల మీద భారాలు వేయటం సరైనది కాదన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం తక్షణం తప్పులు సరిచేసి ఇవ్వాలన్నారు. వారి కార్డులను సరిచేసి ఇవ్వాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి వుద్దంటి దుర్గారావు శాఖ కార్యదర్శి గడ్డం అజయ్ కుమార్ చిట్టేల సీతారామాంజనేయులు చింతలచెరువు జాను తదితరులు పాల్గొన్నారు.

# పెదవడ్లపూడిలో రూ.4.50లక్షల ఎల్వోసీ చెక్కు అందజేత



**మంగళగిరి, మేజర్ న్యూస్ :**

అనారోగ్యంతో బాధపడుతున్న పెద వడ్లపూడి గ్రామానికి చెందిన జొన్నలగడ్డ హెప్సీబా కు మంత్రి నారా లోకేష్ చొరవతో ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి రూ. 4,50,000/- విలువైన లెటర్ ఆఫ్ క్రెడిట్ (ఎల్ వో సి) చెక్కును గురువారం బాధితురాలి ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులకు చెక్కును వ్యవసాయ మార్కెట్ యార్డ్ చైర్మన్ జవ్వాది కిరణ్ చంద్ అందజేశారు. ఎల్ఓసి చెక్కు రావడానికి కృషిచేసిన మంత్రి నారా లోకేష్ కు బాధితురాలి కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ చెక్కును అందజేసిన వారిలో టిడిపి సీనియర్ నాయకులు మాదల రమేష్ బాబు, జొన్నలగడ్డ రాఘవయ్య తదితరులు పాల్గొన్నారు.

# వాస్తవాలు దాచి ప్రజల్ని తప్పుదోవ పట్టించే కుట్రలు : చీఫ్ విప్ జీవీ

**– వైసీపీ అధ్యక్షుడు జగన్ విమర్శలపై చీఫ్ విప్ జీవీ ధ్వజం**

**వినుకొండ మేజర్ న్యూస్ :**
వైసీపీ ఐదేళ్ల పాపాలు దాచిపెట్టి కూటమి ప్రభుత్వంపై బురదజల్లుతూ ఏదో జరిగిపోతోందని జగన్ రెడ్డి ప్రజల్ని తప్పుదోవ పట్టించే కుట్రలు చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు ప్రభుత్వ చీఫ్ విప్, వినుకొండ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు. పోలవరం, అమరావతి పరుగులు ఒకవైపు, సామాజిక పింఛన్లకే ఏటా రూ. 34వేల కోట్లు చేస్తున్న ఖర్చు మరోవైపు ఉండగా రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమం కనిపించడం లేదంటే అతడి కళ్లు ఎంతగా మూసుకుని పోయాయో అర్థమవుతోందని ఎద్దేవా చేశారు. సీఎం చంద్రబాబు, వ్యవసాయ మంత్రి గురించి మాట్లాడుతున్న ఇదే జగన్, వైసీపీని ప్రజలు అధికారం నుంచి దించి పాతరేసిన సంగతి మరిచిపోతే ఎలా అని చురకలు వేశారు. బుధవారం ప్రెస్‌మీట్‌లో కూటమి ప్రభుత్వంపై జగన్ విమర్శలకు ఈ మేరకు కౌంటర్ ఇచ్చారు చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు. కూటమి ప్రభుత్వం గురించి మాట్లాడేముందు జగన్ 5ఏళ్ల నిర్వాకాలు అద్దంలో చూసుకోవాలన్నారు. జగన్ 5ఏళ్ల పాలనలో ఏపీ రైతుల తలసరి అప్పుల్లో ఏపీ నంబర్–1లో నిలిచిందని, నాటికి ఒక్కొక్క రైతు నెత్తిన రూ. 2.43లక్షల చొప్పున అప్పులు ఉన్నట్లు గణాంకాలే చెప్పాయన్నారు. అదే 5ఏళ్లు రైతు ఆత్మహత్యల్లో ఏపీ దేశంలో 3వ స్థానంలో, కౌలు రైతుల ఆత్మహత్యల్లో 2వ స్థానంలో ఎందుకు నిలిచిందో చెప్పాలన్నారు. కరవు కోరల్లో చిక్కుకున్న రాయలసీమ




రైతాంగంపై కనీస కనికరం చూపలేదని, ఆప్రాంతానికి 5 ఏళ్లలో ఒక్కటంటే ఒక్క సాగునీటి ప్రాజెక్టు పూర్తి చేయకుండా చరిత్రహీనులుగా మిగిలిపోయింది అప్పుడే మరిచిపోతే ఎలా అని తూర్పారబట్టారు. ఆర్బీకేల గురించి గొప్పగా చెప్పిన ఇదే జగన్ పాలన లో ధాన్యం కొనుగోళ్లకు కనీసం గోనె సంచులు ఇవ్వని దుస్థితి చూశామన్నారు. వారి పాలనలో ఉచితపంటల బీమాను గందరగోళంగా మార్చిన కారణంగా పదిసార్లు వివిధ రకాల ప్రకృతి విపత్తులతో 60లక్షల ఎకరాల్లో పంటలు పూర్తిగా దెబ్బతిని రూ. 30 వేల కోట్ల నష్టం వాటిల్లినప్పు కూడా రైతులకు సరైన పరిహారం దక్కలేదన్నారు. అవేగాక నాటి ఎన్నికలకు ముందు రూ. 3వేల కోట్లతో ధరల వ్యవసాయ ధరల స్థిరీకరణ నిధి ఏర్పాటు చేస్తామని మాట తప్పారని, ఇప్పుడు మళ్లొచ్చి ధరలస్థిరీకరణకు 7వేల కోట్లు ఖర్చు చేశామని నిస్సిగ్గుగా అబద్ధాలు చెబుతున్నారని మండిపడ్డారు. వైకాపా బకాయిలు పెట్టి పోయిన ధాన్యం డబ్బులు రూ. 1674కోట్లు కూటమి వచ్చాక చెల్లించడమే ఎవరేం చేశారో, చేయలేదో చెప్పడానికి నిదర్శన మన్నారు. రాష్ట్రంలో ప్రతిపంటకు మద్దతుధరలు అందిస్తున్నామని, ధరలు లేనప్పుడు ప్రభుత్వమే కొంటు న్నామని, ఆ వాస్తవాలన్నీ కూడా జగన్ ప్రెస్‌మీట్‌లో చెప్పి ఉంటే బావుండేదన్నారు. అలానే 17 మెడికల్ కాలేజీలపైనా శుద్ధ తప్పుడు ప్రచారం చేస్తున్నారని తిప్పికొట్టారు జీవీ. వారి హయాంలో 17 మెడికల్ కాలేజీలు మొదలు పెట్టామని చెప్పుకుంటున్న జగన్ వాటిని ఎందుకు పూర్తి చేయలే దో కూడా వివరించి ఉండాల్సిందన్నారు. 8వేల 480కోట్లు అవసరమైన చోట కనీసం 1500కోట్లు కూడా ఖర్చు చేయకుండా కేవలం అయిందింటి మమా అనిపించి మిగిలిన వాటిని గాలికి వదిలేయడం నిజమో కాదో తెలియజేయాలన్నారు. చివరకు పులివెందుల మెడికల్ కాలేజీకే ఎన్ఎంసీ గుర్తింపు రాలేదంటే వాటి విషయంలో జగన్ విజన్, చిత్తశుద్ధిని అర్థం చేసుకోవచ్చున్నా రు. నాడు ఆగిపోయిన వైద్యకళాశాలల్ని ఎలాగైనా పూర్తి చేయాలని సంకల్పిస్తేదానిపైనా బురద జల్లడం జగన్ చెల్లిందన్నారు. గత టీడీపీ ప్రభుత్వంలో వైద్య రంగానికి 4% బడ్జెట్ కేటాయిస్తే దాన్ని వైసీపీ ప్రభుత్వం 1%కి తగ్గించిందని... ఇవన్నీ ప్రజలు గమనిస్తున్నారని, జగన్, వైకాపా తీరుకు సరైన సమయంలో సమాధానం చెబుతారన్నారు.

# యర్రబాలెం వినాయక నిమజ్జన ఊరేగింపులో ఉద్రిక్తత

**– కలకలం రేపిన పోలీస్ నోటీసుల ఫ్లెక్సీ**
**– పోలీసులకు – ఉత్సవ కమిటీ ప్రతినిధులు, గ్రామ పెద్దలతో వాగ్వివాదం**
**– పోలీస్ నోటీస్ ఫ్లెక్సీ తొలగింపుతో వాగ్వివాదానికి తెర**
**– డీజే. డప్పులు, తీన్మార్ లేకుండా బాణా సంచా కాల్పుల నడుమ వినాయక నిమజ్జన ఊరేగింపు**






**మంగళగిరి, మేజర్ న్యూస్ :** వినాయక చవితి పండుగ సందర్భంగా మంగళగిరి – తాడేపల్లి నగరపాలక సంస్థ పరిధి యర్రబాలెంలో శ్రీ బాబా గణేష్ యూత్ ఆధ్వర్యంలో వినాయకుని గుడి వద్ద ఏర్పాటు చేసిన గణేష్ నిమజ్జన ఊరేగింపు బుధవారం రాత్రి ప్రారంభమైంది. అంతక ముందు ట్రాక్టర్ పై గణేష్ విగ్రహాన్ని అధీష్టింపజేసి రంగు రంగుల పూల మాలలతో శోభాయమానంగా అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

**ట్రాక్టర్ పై మంగళగిరి రూరల్ పోలీసులు ఇచ్చిన నోటీసు ఫ్లెక్సీ :**
కాగా వినాయక నిమజ్జన ఊరేగింపులో ఉత్సవ కమిటీ ప్రతినిధులు మంగళగిరి రూరల్ పోలీసులు ఇచ్చిన నోటీస్‌ను ఫ్లెక్సీ గా తయారు చేయించి ట్రాక్టర్ పై ఉంచారు. దీంతో పోలీసులకు, ఉత్సవ కమిటీ ప్రతినిధులకు, గ్రామ పెద్దలకు వాగ్వివాదం చోటు చేసుకుంది. వినాయక చవితి సందర్భంగా ఏ ఒక్క విగ్రహ ఊరేగింపులో లేని నిబంధనలు తమ విగ్రహ ఊరేగింపుకు విధించడం ఏమిటని ఆవేదన వ్యక్తం చేశారు. దాదాపు 90 శాతం విగ్రహాల ఊరేగింపులో డీజేలు పెట్టారని, తమకు కనీసం తీన్మార్, డప్పులకు కూడా అనుమతి ఇవ్వకపోవడం ఏమిటని వాపోయారు. వినాయక నిమజ్జన ఊరేగింపు భక్తి భావం తో....పోలీసుల నిబంధనల మేరకే నిర్వహిస్తుంటే పోలీసులు అడ్డుకోవడం ఏమిటని ప్రశ్నించారు. వినాయక విగ్రహానికి ఎంతో మంది దాతలు చందాలు ఇచ్చారని, వారందరికీ పోలీసులు ఇచ్చిన నోటీసులోని అంశాలు తెలియజేసేందుకే ట్రాక్టర్ పై ఫ్లెక్సీ ని ఏర్పాటు చేసినట్లు ఉత్సవ కమిటీ ప్రతినిధులు తెలిపారు. చట్టాన్ని గౌరవిస్తూ వినాయక నిమజ్జన ఊరేగింపు నిర్వహిస్తుంటే పోలీసులు అడ్డుకోవడం తగదన్నారు. ట్రాక్టర్ పై నోటీస్ ఫ్లెక్సీని తొలగించే వరకూ వినాయక నిమజ్జన ఊరేగింపు ను అనుమతించలేదని పోలీసులు తేల్చి చెప్పారు. దీంతో ఉత్సవ కమిటీ సభ్యులు ఫ్లెక్సీ నోటీసును తొలగించడంతో వినాయక నిమజ్జనోత్సవం ప్రారంభం కావడంతో గ్రామస్తులు ఊపిరిపీల్చుకున్నారు.

# పుట్టపర్తి సత్యసాయి ఆలయాన్ని దర్శించుకున్నా ఎమ్మెల్యే



**నరసరావుపేట మేజర్ న్యూస్ :** నరసరావుపేట శాసనసభ్యులు డాక్టర్ చదలవాడ అ–రవింద బాబు తన కుటుంబ సమేతంగా పుట్టపర్తిలో ఉన్న ప్రసిద్ధ సత్యసాయి బాబా ఆలయాన్ని దర్శించుకున్నారు. అనంతపురంలో జరిగిన సూపర్ సిక్స్ సూపర్ హిట్ విజయోత్సవ సభకు హాజరయ్యేందుకు వచ్చిన సందర్భంలో ఆయన ఈ పవిత్ర ఆలయ దర్శనం చేసుకున్నారు. డాక్టర్ చదలవాడ అరవింద బాబు, తన కుటుంబ సభ్యులతో కలిసి సత్యసాయి బాబా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి, దైవ దర్శనం చేసుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ వాతావరణం భక్తిమయంగా ఉండటంతో, ఆయన ఆధ్యాత్మిక శాంతిని పొందినట్లు తెలిపారు. సూపర్ సిక్స్ విజయోత్సవ సభలో పాల్గొన్న అనంతరం, పుట్టపర్తి సత్యసాయి ఆలయ దర్శనం ఆయనకు మరింత ఉత్సాహాన్ని, ఆధ్యాత్మిక బలాన్ని ఇచ్చినట్లు సన్నిహితులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆయనతో పాటు స్థానిక నాయకులు, కార్యకర్తలు కూడా పాల్గొన్నారు. పుట్టపర్తి సత్యసాయి ఆలయం, దేశ విదేశాల నుండి వచ్చే భక్తులకు ఆధ్యాత్మిక కేంద్రంగా ప్రసిద్ధి చెందిన విషయం తెలిసిందే. డాక్టర్ చదలవాడ అరవింద బాబు ఈ దర్శనం ద్వారా ప్రజల సేవలో మరింత ఉత్సాహంతో పనిచేయడానికి ప్రేరణ పొందినట్లు తెలిపారు.

# సూపర్ సిక్స్ సూపర్ హిట్ విజయోత్సవ సభలో పాల్గొన్న ఎమ్మెల్యే

**నరసరావుపేట మేజర్ న్యూస్ :** ఉమ్మడి కూటమి ప్రభుత్వం "సూపర్ సిక్స్ సూపర్ హిట్" పేరుతో అనంతపురంలో భారీ బహిరంగ విజయోత్సవ సభను నిర్వహించింది. ఈ కార్యక్రమం ఉత్సాహభరిత వాతావరణంలో అత్యంత ఘనంగా నిర్వహించారు . నరసరావుపేట ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు ఉమ్మడి కూటమి నేతలను కలుపుకొని ఈ సభలో పాల్గొన్నారు. విజయోత్సవ సభలో ఉమ్మడి కూటమి నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు భారీ సంఖ్యలో హాజరై, కూటమి ప్రభుత్వం సాధించిన విజయాలను ఆనందోత్సాహాలతో కొనియాడారు. ఎమ్మెల్యే చదలవాడ అరవింద బాబు సభలో ఉత్సాహంగా పాల్గొని, కూటమి నాయకత్వంపై ప్రశంసలు కురిపించారు. "సూపర్ సిక్స్" వాగ్దానాలు ప్రజలకు గొప్ప ఊరటనిస్తున్నాయని, ప్రభుత్వం ప్రజా సంక్షేమానికి కట్టుబడి ఉందని ఆయన అన్నారు. ఈ సభలో కూటమి నాయకులు ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలపై వివరించారు. ప్రజల నుంచి సానుకూల స్పందన లభించడంతో కార్యక్రమం ఉత్సవ వాతావరణంలో ముగిసింది.



# టిడిపి పిడుగురాళ్ల పట్టణ అధ్యక్షులుగా పిల్లి చెన్నారావు



**పిడుగురాళ్ల, మేజర్ న్యూస్ :**
తెలుగుదేశం పార్టీ పిడుగురాళ్ల పట్టణ అధ్యక్షులుగా పట్టణానికి పిల్లి చెన్నారావు నియమించబడ్డారు. ఈ మేరకు బుధవారం గురజాల శాసనసభ్యులు యరపతినేని శ్రీనివాసరావు ఆశీస్సులతో ఈ నియామకం జరిగింది. చెన్నారావు పిడుగురాళ్ల పట్టణ ప్రజలకు చాలా సుపరిచితులు. చెన్నారావు తండ్రి దివంగత టిడిపి నేత పిల్లి సత్యానందం. ఆయన తెలుగుదేశం పార్టీ ఏర్పడినప్పటి నుండి ఆయన వరకు టిడిపి పార్టీ లోనే కొనసాగారు. ఆ కుటుంబం నుండి నేడు చెన్నారావు పిడుగురాళ్ల పట్టణ టిడిపి అధ్యక్షులుగా బాధ్యతలు స్వీకరించారు. తన నియామకానికి దోహదపడిన ఎమ్మెల్యే యరపతి నేని శ్రీనివాస రావుకి పిల్లి చెన్నారావు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. పిల్లి చెన్నారావు నియామకం పట్ల తెలుగుదేశం పార్టీ శ్రేణులు చెన్నారావుకు శుభాకాంక్షలు తెలిపారు.

# అప్పాపురంలో మహిళ 20 లక్షలు మోసం చేసిందని పోలీసులకు ఫిర్యాదు చేసిన డ్వాక్రా గ్రూపు మహిళలు













**వినుకొండ మేజర్ న్యూస్ :** వినుకొండ నియోజకవర్గం నూజండ్ల మండలం అ–ప్పాపురం లో... 20 లక్షలకు మోసపోయామని డ్వాక్రా సంఘం మహీళలు ఐనఓలు పోలిసులకు ఫిర్యాదు చేశారు. గతంలో డ్వాక్రా గ్రూప్ లీడర్ గా పనిచేసి ప్రస్తుతం ఆశా వర్కర్ గా పని చేస్తున్న మహిళ డ్వాక్రా డబ్బులు బ్యాంక్ లో జమ చేస్తానని తమ వద్ద నగదు వసూళ్లు చేసి బ్యాంక్ లో కట్టకుండా తమను మోసం చేసిందని, డబ్బులు అడిగితే తమను అసభ్యకరంగా మాట్లాడుతుందని, 50 మంది డ్వాక్రా సంఘం మహీళలు తమకు న్యాయం చేయాలని కోరుతూ ఐనఓలు పోలిసులకు ఫిర్యాదు.

# వైద్య ఆరోగ్యకేంద్రంనీ ఆకస్మిక తనీఖి

**– జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ రవి**

**నరసరావుపేట మేజర్ న్యూస్ :**
పల్నాడు జిల్లా వైద్యఆరోగ్య శాఖదికారి డా బి రవి బుధవారం అమరావతి మండలంలోని సామాజిక వైద్య ఆరోగ్యకేంద్రం ను ఆకస్మిక తనీఖి చేశారు. వార్డు లో ఉన్న ఇన్ పేషెంట్ లను సందర్శించి వారికి ఉన్న ఆరోగ్య సమస్యలను, వారికీ అందుతున్న చికిత్స గురించి అడిగి తెలుసుకున్నారు సి హెచ్ సి సూపరింటెండెంట్ డాక్టర్ రవికుమార్ ని ఆసుపత్రి కి వచ్చే జ్వరపీడితుల వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమం లో అత్తలూరు పి హెచ్ సి వైద్యాధికారి డాక్టర్ శివరత్న కుమార్, సి ఎల్ ఎం వైద్యాధికారి డాక్టర్. మౌనిక జిల్లా మలేరియా అధికారి రవీంద్ర రత్నాకర్ పాల్గొన్నారు. అనంతరం డి ఎం హెచ్ ఓ డాక్టర్ రవి అమరావతి –1 సచివాలయ పరిధిలోని గృహాలను సందర్శించి పరిసరాల పరిశుభ్రత మరియు నీటి నిల్వలు మరియు నీటిలో లార్వా లేకుండా చూసుకోవాలని సూచించారు. పి హెచ్ సి వైద్యాధికారులకు ప్రతి గ్రామంలో ప్రతిరోజు తప్పకుండాఫీవర్ సర్వేలు చెయ్యాలని మరియు జ్వరపీడితులు అధికంగా ఉన్నగ్రామాలలో వెంటనే మెడికల్ క్యాంపులు నిర్వహించాలి అని ఆదేశించారు. ఎవరికైనా జ్వరము వస్తే సొంత వైద్యం కాకుండా సంభంధిత వైద్యాధికారులను సందర్శించి తగు చికిత్స పొందాలని ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమం లో పి హెచ్ సి ఆరోగ్యవిస్తరణ అధికారి, కె. లక్ష్మి మనోహర్, హెచ్ జే కృష్ణ, హెల్త్ అసిస్టెంట్స్, ఏ ఎన్ ఎం ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.






# ప్రజల మనిషి ఆనందబాబు

**– కత్తెర దంపతుల ప్రశంస**
**– కె ఎస్ కే టీం ఆధ్వర్యంలో ఘనంగా నక్క ఆనందబాబు జన్మదిన వేడుకలు**





**గుంటూరు జిల్లా పరిషత్ మేజర్ న్యూస్ :**

వేమూరు శాసనసభ్యుడు నక్క ఆనందబాబు జనం హృదయాల్లో నిలిచిన ప్రజల మనిషని ఉమ్మడి గుంటూరు జిల్లా పరిషత్ చైర్మన్ కత్తెరహెని క్రిస్టినా పేర్కొన్నారు. శాసనసభ్యుడు నక్క ఆనందబాబు జన్మదినం సందర్భంగా బుధవారం హార్వెస్ట్ ఇండియా క్యాంపస్‌లో కెఎస్‌కే టీం ఆధ్వర్యంలో తెలుగుదేశం నాయకుడు సుద్ధపల్లి నాగరాజు పర్యవేక్షణలో జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా చైర్మన్ హెనీ క్రిస్టినా మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల పక్షాన నిలబడి వారి అభ్యున్నతి అభివృద్ధికి కృషి చేస్తున్నారని తెలిపారు. ఏవైనా సమస్యలు ఉంటే ఆయన దృష్టికి తీసుకువెళ్లిన వెంటనే పరిష్కరిస్తారని కొనియాడారు. తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డాక్టర్ కత్తెర సురేష్ కుమార్ మాట్లాడుతూ నక్కా ఆనందబాబు అజాతశత్రువు అని ,మంచి స్నేహితుడని కులమతాలకు అతీతంగా అందరి కోసం పనిచేస్తారని ప్రశంసించారు .ఆయన నిగర్వి నిరాడంబరుడు శాంత స్వభావుడు అని పేర్కొన్నారు. చంద్రబాబు నాయకత్వంలో ఆయన శాసనసభ్యులుగా కొనసాగుతూ నియోజకవర్గ అభివృద్ధికి ఎనలేని కృషి చేస్తున్నారని తెలిపారు. ఈ సందర్భంగా జన్మదిన కేకును కట్ చేశారు . భారీ గజమాలతో ఆనందబాబును ఘనంగా సత్కరించారు. తెలుగుదేశం నాయకులు, అభిమానులు నలుకుర్తి రమేష్, అత్తోట శరత్, తాడిబోయిన హరిప్రసాద్, శాఖమూరి నారాయణ ప్రసాద్, కుర్ర లక్ష్మి నారాయణ, ఆనే రవీంద్ర, రావూరి సతీష్, కొలకలూరి కిరణ్ ,అంజి ,సునీల్ ,పాల్, చందు దిలీప్ పులి తదితరులు పాల్గొన్నారు.

# రసాయనిక ఎరువుల వాడకం తగ్గించాలి





**సత్తెనపల్లి మేజర్ న్యూస్ :** కలెక్టర్ ఆదేశాల మేరకు దూళిపాళ్ల గ్రామంలోసత్తెనపల్లి సహాయ వ్యవసాయ సంచాలకులు బి. రవి బాబు, మండల వ్యవసాయ అధికారి బి. సుబ్బారెడ్డి ధూళిపాళ్ల గ్రామంలో రైతులకు యూరియా వాడకం పై అవగాహన అవగాహన సదస్సు నిర్వహించినారు. ఈ కార్యక్రమంలో సహాయ వ్యవసాయ సంచాలకులు బి రవి బాబు మాట్లాడుతూ రైతులు అవసరం మేరకే ఎరువులను కొనుగోలు చేసుకుని వాడాలని నిలవ చేసుకోవద్దని సూచించినారు. రైతులందరికీ అందుబాటులో ఎరువులను ఉంచుతామన్నారు . రైతులు ఎవరూ ఆందోళన చెందవద్దని తెలియజేశారు. రసానికి ఇరువుల వాడకం వలన భూమి తన సారవంతం కోల్పోతుందని పేర్కొన్నారు. రైతులుప్రకృతి వ్యవసాయంపై మక్కువ చూపాలని తెలియజేసినారుసందర్భంగా మండల వ్యవసాయ అధికారి బి. సుబ్బారెడ్డి మాట్లాడుతూ అవసరం మేరకు రైతులందరికీ కూడా ఎరువులను పంపిణీ చేయడం జరుగుతుందనియు మరియు నానో యూరియా ఉపయోగించుటవలన వాతావరణ కాలుష్యము నీటి కాలుష్యము తగ్గుతుందని తెలి య జేసినారు. అనంతరం ధూళిపాళ్ల ఏ బి ఎఫ్ ఎస్ సి ఎస్ ఎరువుల పంపిణీ పంపిణీ కేంద్రాన్నితనిఖీ చేసి నారు. ఈ కార్యక్రమంలో గ్రామస్థాయి అవుట్ రీచ్ బృందము కూడా పాల్గొనడం జరిగింది.

# ఎన్.ఆర్.ఐ ని సన్మానిస్తున్న సేవా సంస్థల భాధ్యులు

**– ఆదర్శంగా నిలిచిన పలువురు ఎన్. ఆర్. ఐ లు**



**సత్తెనపల్లి మేజర్ న్యూస్ :** పట్టణం, ఫణిదం సొసైటీలో బుధవారం ఎన్. ఆర్. ఐ గుండవరపు అనిల్ కుమార్ ఆర్థిక సహాయంతో 75 కుటుంబాలకు నిత్యావసర సరుకులు పంపిణీ, రెండు సైకిళ్ళు నిరుపేద విద్యార్థులకు అందించటమే కాక మొత్తం 60 వేల రూపాయలతో పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎన్. ఆర్. ఐ గుండవరపు అనీల్ కుమార్ విచ్చేశారు. అమరావతి మండలంలోని, ఉంగుటూరు కు చెంది అమెరికాలో స్థిరపడిన గుండవరపు అనిల్ కుమార్ గత 14 సంవత్సరాల నుంచి వారి స్వగ్రామంలో, పరిసర ప్రాంతాల్లో సేవా కార్యక్రమాలు చేయడమే కాక సత్తెనపల్లి పట్టణంలోని పరివర్తన, ఆదరణ అనాథ వృద్ధుల ఆశ్రమంలో అనేక సంవత్సరాలుగా వీరి ఆర్థిక సహాయంతో సేవలు అందిస్తున్న తరుణంలో వీరి మిత్రులు అయిన గంగూరి కళ్యాణ్ ,కంచర్ల నాగేశ్వరరావు, గంగూరి సోమనాథ్ టీం ద్వారా సేవలు చేస్తున్నారు. పట్టణానికి చెందిన గంజి వీరాస్వామి స్వచ్ఛంద సేవలను చూసి వీరు గుండవరపు అనిల్ కుమార్ దృష్టికి తీసుకొని వెళ్లారు. గతంలో వీరాస్వామి కార్తీక మాసంలో చేసే సేవా కార్యక్రమాలకు సహాయం అందిస్తూ... అంతేకాకుండా గత 9 నెలలుగా ప్రతి నెల 30 కుటుంబాలు నిత్యావసర సరుకులు పంపిణీ చేస్తున్నారు. ఈ కార్యక్రమాలు అన్ని వీరి తండ్రి కీర్తిశేషులు గుండవరపు వెంకట్రావు జ్ఞాపకారం చేస్తున్న సేవా కార్యక్రమాలు. దీనిలో భాగంగా స్వగ్రామానికి వచ్చిన సందర్భంగా పైన తెలిపిన కార్యక్రమానికి స్వయంగా వీరి కుమారు డు తో సహా విచ్చేసి సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కట్టా శివ దుర్గారావు, గుండవరపు అనిల్ కుమార్, గంజి వీరాస్వామి, దివ్వెల శ్రీనివాసరావు, అవ్వారు రవీంద్ర నాథ్ ఠాగూర్, బగ్గి నరసింహారావు, కొత్రపు శ్రీనివాసరావు, కొఠారు సంధ్య, వలేటి కుమారి, కర్నాటి మురళీ, కంచర్ల నాగేశ్వరరావు, విద్య , గుండవరపు అనిల్ కుమార్ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# తురకపాలెంలో పరిస్థితులు అదుపులో ఉన్నాయి

**– ఆందోళన అవసరం లేదు**
**– ఎమ్మెల్యే రామాంజనేయులు**



**గుంటూరు రూరల్, మేజర్ న్యూస్ :**

గుంటూరు జిల్లా తురకపాలెంలో పరిస్థితి అదుపులోకి వచ్చిందని ప్రత్తిపాడు ఎమ్మెల్యే బి రామాంజనేయులు బుధవారం విలేకరుల సమావేశంలో తెలిపారు. మెలియాయిడోసిస్ లక్షణాలతో జీజీహెచ్కు వచ్చిన ఇద్దరు కోలుకోవటంతో డిశ్చార్జ్ చేస్తున్నట్లు వెల్లడించారు. మరికొందరు అనుమానితులకు సంబంధించి నివేదికలు రావాల్సి ఉందన్నారు. బురదనేలలు, పాడిపశువుల వద్ద పని చేసే వారు ఏవైనా అనారోగ్య లక్షణాలు కనిపిస్తే వెంటనే జీజీహెచ్కు రావాలని సూచించారు. తురకపాలెంలో అనారోగ్య పరిస్థితులను పైలెట్ ప్రాజెక్టుగా తీసుకుని పరిశోధన చేస్తున్నామని తెలిపారు. కొందరు ప్రతిపక్షం నేతలు పని కట్టుకొని దీన్ని రాజకీయం చేస్తున్నట్లు ఆగ్రహం వ్యక్తం చేశారు. అనారోగ్య కారణాలతో ఎక్కువ మంది చనిపోయారని... ప్రభుత్వ నిర్లక్ష్యం మే దీనికి కారణమని వైసిపి నాయకులు మాట్లాడటం విడ్డూరంగా ఉందన్నారు. విషయం తెలిసిన వెంటనే సీఎం చంద్రబాబు నాయుడు గ్రామంలో హెల్త్ ఎమర్జెన్సీ ప్రకటించి తక్షణ చర్యలకు ఆదేశించటం అభినందనీయం అన్నారు. జగన్ పాలన సమయంలో నాసిరకం మద్యం తాగి ఎక్కువ మంది ప్రాణాలు పోగొట్టుకుంటున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రస్తుతం తాగునీరు, ఆహారాన్ని ప్రతిరోజు ప్రభుత్వం ఉచితంగా గ్రామస్తులకు అందజేస్తుందని అన్నారు. పల్లె నిద్రచేసి గ్రామస్తులు మనోధైర్యాన్ని నింపానని ఎమ్మెల్యే సూచించారు. గ్రామ ప్రజల కోరిక మేరకు బొడ్డురాయికి పాలభిషేకం, కాలనీలలో ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించామన్నారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు పాల్గొన్నారు.

**గ్రామస్థుల ఆరోగ్య పరిస్థితిపై ఆరా :**

మంగళవారం జాతీయ వ్యాధుల నియంత్రణ కేంద్రం (ఎన్‌సీడీసీ) ఆధ్వర్యంలోని వైద్య నిపుణుల బృందం గుంటూరు శివారులోని తురకపాలెంకు వచ్చి సందర్శించారు. ప్రధానంగా గ్రామస్థుల ఆరోగ్య పరిస్థితిపై అధికారులు ఆరా తీశారు. అసాధారణ మరణాలకు సంబంధించిన కారణాలపై ఎన్‌సీడీసీ సంయుక్త సంచాలకురాలు డాక్టర్ హేమలత, నోడల్ అధికారి ప్రవీణ్‌కుమార్ ఆధ్వర్యంలోని బృందం సమీక్షించింది. గుంటూరు జీజీహెచ్, ప్రైవేటు వైద్యశాలలో చికిత్స పొందుతున్న ఇద్దరు మెలియాయిడోసిస్ పీడితుల ఆరోగ్యస్థితి, అనుమానిత లక్షణాలతో ఆసుపత్రిలో ఉన్న వారికి అందుతున్న వైద్యసేవల తీరు గురించి తెలుసుకుంది. జీజీహెచ్, వైద్య కళాశాలలోని మైక్రోబయాలజీ ప్రయోగశాలలను సందర్శించి పరికరాల పనితీరును గమనించింది. సెకండరీ హెల్త్ డైరెక్టర్ అట్టాడ సిరి ఆధ్వర్యంలోని రాష్ట్రస్థాయి వైద్య నిపుణుల బృందమూ గ్రామంలో పర్యటించింది. త్వరలో దీనికి సంబంధించిన సమాచారాన్ని ప్రభుత్వానికి నివేదిక సమర్పించనుంది.

**రెండోసారి పరీక్షల్లో ఒక పాజిటివ్ :**


రెండురోజుల క్రితం మెలియాయిడోసిస్ నిర్ధరణ అయిన 46 ఏళ్ల వ్యక్తి మోకాలి ద్రవం నమూనాలను మరోసారి జీజీహెచ్‌లో ఎన్‌సీడీసీ బృందం పరీక్షించగా రెండోసారీ వ్యాధి నిర్ధరణ అయింది. ఇద్దరు చిన్నపిల్లలు, వృద్ధ దంపతులకు రక్తనమూనాల ఫలితాల్లో ఈ వ్యాధి లేదని తేలింది. మరొకరి ఫలితం వెల్లడి కావాల్సి ఉన్నట్లు అధికారులు వెల్లడించారు. తగిన జాగ్రత్తలు తీసుకోవాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారులకు బృంద సభ్యులు సూచించారు.

# విద్యార్థులు మానసిక ప్రేరణ పొందాలి

**– ప్రముఖ బౌద్ధ గురువు సింఘ థెక్‌చెన్ నమ్‌డ్రోల్ రిన్పోచే**

**మంగళగిరి, మేజర్ న్యూస్ :**

విద్యార్థులు ఆత్మ పరిశీలన చేసుకుని తమకు తాముగా మానసిక ప్రేరణ పొందాలని సింగపూర్‌కు చెందిన ప్రముఖ బౌద్ధ మత గురువు సింఘ థెక్‌చెన్ నమ్‌డ్రోల్ రిన్పోచే అన్నారు. కేఎల్ డీమ్డ్ యూనివర్సిటీ గ్రీన్ ఫీల్డ్ క్యాంపస్ లోని ఆర్ అండ్ డి థియేటర్ లో స్టూడెంట్ యాక్టివిటీ సెంటర్ (సాక్) అద్వర్యంలో రెండు రోజుల పాటు ఏర్పాటు చేసిన ప్రత్యేక సదస్సులో ఆయన ముఖ్య వ్యక్తగా పాల్గొని ప్రసంగించారు. రెండు రోజుల పాటు జరిగిన ఈ సదస్సుకు ఇంజనీరింగ్, మేనేజ్‌మెంట్ హ్యూమానిటీస్, సైన్స్ విభాగాలకు చెందిన ఆయా



విభాగాల విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. రిన్పోచే మాట్లాడుతూ మానసిక ఆరోగ్యం, జీవన విలువలు, ఆత్మ పరిశీలన వంటి అంశాలపై దృష్టి సారించారు. మనిషిలోని దైవత్వాన్ని కనుగొనడం, సమానత్వం సాధించడం, అనిత్యాన్ని అర్థం చేసుకోవడం, కరుణతో జీవించడం వంటి బౌద్ధ సూత్రాలను విద్యార్థుల దైనందిన జీవితానికి అన్వయించే విధంగా వివరించారు. ప్రశ్నోత్తరాల రూపంలో విద్యార్థులు అనేక సందేహాలను వ్యక్తపరచగా, రిన్పోచే తన స్పష్టమైన సమాధానాలతో వారిలో ఆత్మవిశ్వాసం, ఆలో చనా స్పష్టత, జీవిత పట్ల అవగాహన పెంపొందించారు. ఈ సందర్భంగా గురువు పి.సాయి విజయ్ ని ప్రశంసిస్తూ విద్యార్థుల కోసం ఇటువంటి కార్యక్రమాలు ముందుండి నిర్వహిస్తున్నందుకు అభినందించారు. ఈ సందర్భంగా స్టూడెంట్ యాక్టివిటీ సెంటర్ డైరెక్టర్ పి.సాయి విజయ్ మాట్లాడుతూ ఇలాంటి సదస్సులు విద్యార్థులకు అత్యంత అవసరమన్నారు. స్టూడెంట్ యాక్టివిటీ సెంటర్ ఎల్లప్పు డూ ముందుండి విద్యార్థులకు ప్రపంచ వ్యాప్తంగా ఉన్న గురువుల నుండి పాఠాలు అందేలా కృషి చేస్తుందన్నారు. రేపటి సమాజానికి నాయకులుగా తయారవ్వడానికి తాము



విద్యార్థులను తీర్చిదిద్దుతామన్నారు.

నిర్వాహకులు మాట్లా డుతూ ఈ కార్యక్రమం విద్యార్థులలో ఆత్మపరి శీల న, మాన సిక ఆరోగ్యం, జీవితం పట్ల అవగాహన పెంపొందించడంలో ఒక ప్రత్యేక మైలు రాయిగా నిలిచిందన్నారు. ఈ కార్యక్రమంలో వర్సిటీ వైస్ చాన్సలర్ పార్ధ సారథి వర్మ, ప్రొ వైస్ చాన్సలర్లు డాక్టర్ ఏ.వి.ఎస్. ప్రసాద్, డాక్టర్ రాజశేఖర్ రావు, డాక్టర్ ఎన్. వెంకట రామన్, రిజిస్ట్రార్ డాక్టర్ కె.సు బ్బారావు, విద్యార్ధి సంక్షేమ విభాగం డీన్ డాక్టర్ కె. ఆర్. ఎస్.ప్రసాద్, స్టూడెంట్ యాక్టివిటీ సెంటర్ డైరెక్టర్ పి. సాయి విజయ్ తదితరులు హాజరయ్యారు.

# సమస్యలు పరిష్కరించకపోతే సమ్మె తప్పదు : సచివాలయ జే ఏ సి



**తెనాలి, మేజర్ న్యూస్ :**
రాష్ట్ర ప్రభుత్వ గ్రామ వార్డు సచివాలయ ఉద్యోగుల జాయింట్ యాక్షన్ కమిటీ పిలుపు మేరకు తెనాలి పట్టణ పరిధిలో సచివాలయ ఉద్యోగులందరూ తమ డిమాండ్లను పరిష్కరించకపోతే సమ్మెకు దిగుతామని హెచ్చరించారు. ఈ మేరకు 15 రోజుల ముందస్తు నోటీసును ఇంచార్జ్ మున్సిపల్ కమిషనర్ తెలప శ్రీకాంత్ అందజేశారు. 15 రోజులలోపు సచివాలయ ఉద్యోగుల డిమాండ్లను పరిష్కరించకపోతే తదుపరి కార్యాచరణను ప్రకటిస్తామని స్పష్టం చేశారు. కార్యక్రమంలో తెనాలి పట్టణ జేఏసీ నాయకులు పాల్గొన్నారు.ద

# ఉద్యాన శాఖల సిబ్బందికి పంట కోత ప్రయోగములపై శిక్షణ





**దుగ్గిరాల, మేజర్ న్యూస్ :** మండలంలోని వ్యవసాయ ఉద్యాన శాఖల సిబ్బందికి పంట కోత ప్రయోగములపై శిక్షణ కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు .మండల వ్యవసాయ అధికారి ఆర్ .విజయబాబు ,ఏఎస్ఓ సూర్యనారాయణ, పాల్గొని మాట్లాడుతూ గ్రామస్థాయిలో పంట దిగుబడి అంచనాలలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, ఈ పంట నమోదు పై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో వ్యవసాయ శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.ద

# శెట్టుపల్లి పూర్ణ రజక ఆధ్వర్యంలో ఘనంగా చాకలి ఐలమ్మ వర్ధంతి కార్యక్రమం

**పిడుగురాళ్ల, మేజర్ న్యూస్ :**



పిడుగురాళ్ల పట్టణం పోలీస్ స్టేషన్ పక్కన పిలుట్ల రొడ్డులోని చాకలి ఐలమ్మ విగ్రహం వద్ద చాకలి ఐలమ్మ 40వ వర్ధంతి కార్యక్రమం శెట్టుపల్లి పూర్ణ,రజక ఆధ్వర్యంలో జరిగింది. ముందుగా నాయకులు చాకలి ఐలమ్మ విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భముగా పూర్ణ రజక మాట్లడుతు తెలంగాణ రైతాంగా సాయుధ పోరాట వీరవనిత చాకలి ఐలమ్మ అని కొనియాడారు. దొరలకు నిజాం, రజాకారులకు వ్యతిరేకంగా భూమికోసం, వెట్టి చాకిరి భూమి పోరాటాలు చేసి లక్షలాది పేద ప్రజలకు భూమిని పంపిణీ చేశారని గుర్తు చేశారు. బడుగు బలహీన వర్గాలకు ఆమె స్ఫూర్తిదాయకం అన్నారు. ఈ కార్యక్రములో పల్నాడు, బిసి నాయకులు నల్లమోత రాజు, అంబేద్కర్ ప్రచార సేవా సమితి అధ్యక్షులు దేగల అబ్రహం, వెలిశల రామకృష్ణ రజక సంఘం, నాయకులు కంభం పాటి పెద్ద వెంకటేశ్వర్లు, మైలవరపు ఆశోక్,రాంపాటి కొండలు, నెకరికంటి కృష్ణ, పొట్లూరి శివ, శ్రీను, కోటి నవీన్, కంభంపాటి చిన్న వెంకటేశ్వర్లు, రావులపల్లి చిరంజీవి, నడికోట వేణు, కొక్కొరెక్కెల గోపి, తదితరులు పాల్గొన్నారు.

# తురకపాలెం గ్రామంలో వ్యాధి కారణాలను విశ్లేషిస్తున్న జాతీయ వ్యాధుల నిపుణుల బృందం

**– త్వరలోనే నివేదికను ప్రభుత్వానికి అందించనున్న ఎన్ సీ డీ సీ బృందం**
**– ఆసుపత్రిలో ఉన్న ఇద్దరికి నెగిటివ్ ఫలితాలు**
**– రక్త నమూనాల్లో అసాధరణ ఫలితాలు**

**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో :**
గ్రామంలో పక్కగా పారిశుధ్యం కార్యక్రమాల నిర్వహణ తో పాటు, గుంటూరు గ్రామీణ మండలం తురకపాలెం గ్రామంలో బుధవారం జాతీయ వ్యాధుల నియంత్రణ కేంద్రం(ఎన్ సీ డీ సీ) ఎన్ సీ డీ సీ సంయుక్త సంచాలకులు డా. హేమలత, డా. ప్రవీణ్ నేతృత్వంలోని నిపుణుల బృందం సందర్శన కొనసాగుతుందని, వ్యాధి కారణాలపై విశ్లేషణ జరుగుందని, నివేదికను త్వరలో ప్రభుత్వానికి అందించనున్నారని జిల్లా కలెక్టర్ ఎస్ నాగలక్ష్మి తెలిపారు. గుంటూరు మెడికల్ కళాశాలలోని ఎస్ పీ ఎం బృందం మరియు ప్రైవేటు ఆసుపత్రులలోని ఇన్ఫెక్షన్స్ వ్యాధుల నిపుణులు రోగుల కేస్ షీట్ లను పరిశీలిస్తున్నారని, మరణాలకారణాల పై నివేదిక 2 రోజుల్లో అందుబాటులోకి రానున్నందన్నారు. గ్రామంలో ఇప్పటి వరకు పరీక్షించిన 84 రక్త సాంస్కృతిక (బ్లడ్ కల్చర్) నమూనాల్లో 64 (84%) నెగటివ్‌గా తేలాయని, మిగిలినఫలితాలు 24 గంటల్లోవస్తాయన్నారు. గ్రామానికి సంబంధించిన డయాగ్నస్టిక్స్ పరీక్షా ఫలితాలను మెడికల్ కళాశాల బృందం సమీక్షిస్తోందని వివరాలు 24 గంటల్లో వెల్లడిస్తారన్నారు. గుంటూరు సమగ్ర ఆసుపత్రి నిపుణులు రక్తనమూనాల పరీక్షలలో అసాధారణ నివేదికలు ఉన్న రోగులకు %ర్రా% సెషన్లు నిర్వహించి, మందులు సూచించటంతో పాటు మరింత స్కాన్లకు మార్గనిర్దేశం చేశారన్నారు. గ్రామంలో వైద్యారోగ్య శాఖ బృందాలు, 56 బలహీనగృహాలను (పడకగదిలోఉన్నవారు, కదలలేనివారు, మార్జినల్వర్కర్స్, సంచారజీవులు) సందర్శించి ఆరోగ్య అవగాహన కల్పించి, అసరమైన మందులు అందిస్తున్నారన్నారు. గ్రామవీధుల్లో IEC కార్యక్రమాల ద్వారా వ్యక్తిగత శుభ్రత, పరిసరాల శుభ్రత, సురక్షిత ఆహార అలవాట్లపై అవగాహన కార్యక్రమాలు విస్తృతంగా నిర్వహిస్తున్నారన్నారు. వైద్యరోగ్య శాఖ రాష్ట్ర స్థాయి నిపుణుల కమిటీ చైర్ పర్సన్ డా. ఎ. సిరి, ఆధ్వర్యంలో గ్రామ ఆరోగ్య పరిస్థితులను పర్యవేక్షిస్తూ అసాధారణ మరణాలపై విచారణ కొనసాగిస్తు, ఆరోగ్యపరిస్థితులపై క్షేత్రస్థాయిలో నిరంతరం పర్యవేక్షిస్తున్నారన్నారు. ర్యాపిడ్ రెస్పాన్స్ టీమ్ లు ఇళ్లను సందర్శించి ప్రజల ఆరోగ్య పరిస్థితిని పర్యవేక్షిస్తూ ఎపిడెమిక్ కంట్రోల్ చర్యలను కొనసాగిస్తున్నారన్నారు. గ్రామంలో 21.08.2025 నుండి 07.09.2025 వరకు నమోదైన మెలియోడోసిస్ అనుమానిత కేసులలో ఇప్పటికీ ఇద్దరికి నిర్ధారణ అయ్యిందని, మిగిలిన ఐదుగురిలో మరో ఇద్దరికి నిర్వహించిన పరీక్షలలో నెగటివ్ గా ఫలితాలు రావటం వారిని ఆసుపత్రి నుంచి డిశ్చార్జ్ చేయటం జరిగిందన్నారు. ప్రస్తుతం 5 మంది రోగులు ఆసుపత్రిలో చేరి ఉన్నారని . వీరి ఆరోగ్య పరిస్థితి స్థిరంగా ఉందని, నిపుణులైన వైద్యులు నిరంతర పర్యవేక్షణలో చికిత్స జరుగుతుందని, అవసరమైన మందులు అందిస్తున్నా రన్నారు.

జిల్లా పంచాయితీ శాఖ ఆధ్వర్యంలో బుధవారం గ్రామంలో పది మంది మునిసిపల్ శానిటరీ కార్మికులు, ఒక శానిటరీ సూపర్వైజర్ పర్యవేక్షణలో ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమాలు కొనసాగుతున్నాయని తెలిపారు. సుమారు 2 కి.మీ. బొడ్డురాయి సెంటరు నుంచి రైతు సేవా కేంద్రం వరకు రహదారులు శుభ్రపరచి చెత్తను తొలగించరాని, బీసీ కాలనీలోని కచ్చా కాలువలలో పూడిక తీసి శుభ్రపరచారన్నారు, మలేరియ శాఖ సిబ్బంది కాల్వల్లోను, మొత్తం గ్రామంలోను ఫాగింగ్ చేస్తున్నారన్నారు. జిల్లా, డివిజన్ స్థాయి పంచాయితీ అధికారులు, ఎంపీడీవో, పంచాయితీ కార్యదర్శుల నిరంతరం పర్యవేక్షణలో పారిశుద్ధ్య కార్యక్రమాలు పకడ్బందీగా కొనసాగుతున్నాయన్నారు. ఆర్ డబ్ల్యూ ఎస్ ఆధ్వర్యంలో గ్రామంలో 4,000 లీటర్ల సామర్థ్యం గల 26 ట్యాంకర్లు, 12,000 లీటర్ల సామర్థ్యం గల 4 ట్యాంకర్ల ద్వార త్రాగునీటిని సరఫరా చేస్తున్నారని , అదనంగా 650 వాటర్ బబుల్స్ గ్రామస్తులకు పంపిణీ చేస్తున్నారన్నారు. గ్రామంలో మంగళవారం రాత్రి భోజనం 3,162మందికి , బుధవారం ఉదయం అల్పాహారం 3,237 మందికి, మధ్యాహ్న భోజనం 3,437 మందికి అందించడం జరిగిందన్నారు.

# అనంతపురంకు వినుకొండ నుండి భారీగా తరలిన కార్యకర్తలు





**వినుకొండ మేజర్ న్యూస్ :** అనంతపురం పట్టణంలో జరిగే సూపర్ సిక్స్ సూపర్ హిట్ కార్యక్రమానికి వినుకొండ నియోజకవర్గం నుంచి పెద్ద ఎత్తున నాయకులు కార్యకర్తలు బయలుదేరారు. కియా పరి శ్రమ ఎదురుగా వినుకొండ హిందూపురం,మడకశిర నియోజవర్గాల నాయకులకు కార్యకర్తలు ప్రజానీకానికి భోజనాలు ఏర్పాటు చేశాను. విచ్చేసిన వారి అందరికీ ఏపీ, ప్రభుత్వ చీఫ్ విప్ ఆంజనేయులు,మంత్రి సవిత భోజనాలు వడ్డించారు..

# నడిగడ్డలో ఉద్యానవన అధికారుల సందర్శన

**వినుకొండ మేజర్ న్యూస్ :** మండలం నడిగడ్డ గ్రామంలో సాగు చేయబడుతున్న వివిధ రకాల ఉద్యాన పంటలను డా. కె. శ్రీనివాసులు ఐఏఎస్. , సంచాలకులు, ఉద్యాన పట్టు పరిశ్రమ శాఖ వారు సందర్శించడం జరిగినది. డైరెక్టర్ ఉద్యాన శాఖ సహకారంతో . పర్వతనేని శ్రీనివాసరావు సాగుచేసిన డ్రాగన్ ఫ్రూట్ లో అంతర పంటగా మునగ పంట సాగు చేసిన తోటను సందర్శించడం జరిగినది. ఈ పంటల యొక్క ఆదాయ వ్యయాల వివరములను రైతు ద్వారా తెలుసుకోవడం జరిగినది. పండ్లతోటల యందు అంతర పంటలను సాగు చేయటం ద్వారా రైతులు అధిక ఫలసాయమును పొందవచ్చునని సూచించారు. అదేవిధంగా ఉద్యాన శాఖ సహకారంతో గుండు. శశిధర్ గుప్తా సాగు చేయుచున్న దానిమ్మ మరియు బత్తాయి పండ్ల తోటల యొక్క సాగుని పరిశీలించారు. డ్రిప్ పద్ధతిలో మరియు మల్చింగ్ వాడటం వలన తోటల యందు తక్కువ నీటితో ఎక్కువ విస్తీర్ణం సాగు చేయవచ్చునని తెలిపారు. దీని ద్వారా కూలీ ఖర్చులను గణనీయంగా తగ్గించుకొని ఎక్కువ దిగుబడి పొందటానికి అవకాశం ఉందన్నారు. డైరెక్టర్ రైతుల తోటలో ఉన్నటువంటి సామూహిక పంట కుంటను సందర్శించారు. గ్రామంలో ఉన్నటువంటి వినుకొండ ఉద్యాన రైతుల ప్రొడ్యూసర్స్ కంపెనీ లిమిటెడ్ ద్వారా చేపడుతున్న వివిధ రకాల కార్యక్రమాల గురించి తెలుసుకున్నారు. కార్యక్రమంలో ఐ. వెంకటరావు, జిల్లా ఉద్యాన అధికారి, జి.ఆంజనేయులు జిల్లా మైక్రో ఇరిగేషన్ ఆఫీసర్, షేక్. నబీ రసూల్ ఉద్యాన అధికారి వినుకొండ, . వై. మోహన్, ఉద్యాన అధికారి, గురజాల, మండలంలోని గ్రామ ఉద్యాన సహాయకులు మరియు రైతులు పాల్గొన్నారు.



# కెఎల్‌యులో అంతర్జాతీయ ఆత్మహత్య నివారణ దినోత్సవం

**మంగళగిరి, మేజర్ న్యూస్ :** వడ్డేశ్వరం కెఎల్ డీమ్డ్ యూనివర్శిటీలో బుధవారం అంతర్జాతీయ ఆత్మహత్య నివారణ దినోత్సవం సందర్భంగా వాల్యూ ఎడ్యుకేషన్ సెల్, ఎఫ్ ఇడి, ఎన్ సిసి విభాగాల ఆధ్వర్యంలో విద్యార్ధి సంక్షేమ విభాగం డీన్ పర్యవేక్షణ లో ఆత్మహత్య నివారణ అవగాహన ర్యాలీ నిర్వహించారు. ర్యాలీలో భాగంగా విద్యార్థులు చిరునవ్వులతో బ్రతకాలి, చిరంజీవిగా బ్రతకాలి అంటూ నినాదాలు చేస్తూ అవగాహన కల్పించారు. విద్యార్ధి సంక్షేమ విభాగం డీన్ సలహాదారులు డాక్టర్ హబీబుల్లా ఖాన్ మాట్లాడుతూ జీవితం లో ప్రతీ సమస్యకు పరిష్కారం ఉంటుందని అన్నారు. ప్రతీ అపజయం మరో గొప్ప విజయానికి పునాది అని తెలియజేసారు. ఈ కార్యక్రమం లో వాల్యూ డ్యుకేషన్ విభాగాధిపతి డాక్టర్ పవన్ కుమార్ మాట్లాడుతూ మానవ జీవితం అందమైనది అని అన్నారు. చిన్నచిన్న పొరపాట్లకు కుంగి పోకుండా వాటిని సరిచేసుకుంటూ ముందుకు వెళ్ళాలన్నారు. ఆవేశపూరితమైన నిర్ణయాలు మంచివి కావని తెలియజేసారు. అనంతరం అంతర్జాతీయ ఆత్మ హత్య నివారణ దినోత్సవ సందర్భంగా జరిగిన పోస్టర్ ప్రదర్శన లో అత్యంత ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో వర్సిటీ వైస్ చాన్సలర్ పార్థ సారథి వర్మ, ప్రొ వైస్ చాన్సలర్లు డాక్టర్ ఏ.వి.ఎస్. ప్రసాద్, డాక్టర్ రాజశేఖర్ రావు, డాక్టర్ ఎన్.వెంకట రామన్, రిజిస్ట్రార్ డాక్టర్




కె.సుబ్బారావు, విద్యార్ధి సంక్షేమ విభాగం డీన్ డాక్టర్ కె. ఆర్. ఎస్. ప్రసాద్, అసోసియేట్ డీన్ శ్రీధర్, వాల్యూ డ్యుకేషన్ విభాగాధిపతి డాక్టర్ పవన్ కుమార్, కన్వీనర్ ఎ. భాను ప్రియాంక, కార్యక్రమ కో ఆర్డినేటర్ ఎ.విజయరత్నం, కార్యక్రమ డైరెక్టర్ శంకరి, ఇతర సైకాలజిస్టులు రాజేశ్వరి, శిరీష, శ్రీనాధ్, కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

# నాగార్జునసాగర్ పర్యాటక ప్రాంతాన్ని సందర్శించిన కలెక్టర్ ఎస్పీలు



**నాగార్జునసాగర్ మేజర్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్‌లో ప్రముఖ పర్యాటక ప్రాంతమైన నాగార్జున సాగర్ బౌద్ధ క్షేత్రాన్ని స్థానిక జిల్లా కలెక్టర్ అరుణ్ బాబు ఎస్పీ శ్రీనివాసరావులు సందర్శిం చారు. అధికారులను వివ రాలు అడిగి తెలుసుకోవడంతో పాటు బోటుపై ప్రయాణం చేసి బౌద్ధ క్షేత్రానికి చేరుకొని సందర్శించిన అనంతరం వారు ఆనందం వ్యక్తం చేశారు. 3




## జనం కోసమే సూర్య

మీ అభిప్రాయాలే మా కథనాలు.
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ దర్శకులు.
ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై
మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే మరింత
శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి చేస్తామని
ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం.
మరింత సమాచారం అందించాల్సిన వారు ఎప్పుడైనా
మీ అభిప్రాయాలను క్లుప్తంగా తెలియజేయాలని
ఎల్లవేళలా అందుబాటులో ఉంటామని తెలియజేస్తున్నాం.

**టి.బాలు**
బ్రాంచ్ మేనేజర్,
సెల్: 9440747307

**ఎన్.లక్ష్మీనారాయణ**
రీజనల్ మేనేజర్
సెల్: 6301107116

**విలేఖరులు కావలెను..**

వినుకొండ : శావల్యాపురం, నూజెండ్ల
నరసరావుపేట : రొంపిచర్ల, నరసరావుపేట రూరల్
పెదకూరపాడు : బెల్లంకొండ, క్రోసూరు, అచ్చంపేట, అమరావతి
సత్తెనపల్లి : నకరికల్లు
తెనాలి : తెనాలి రూరల్, కొల్లిపర
ప్రత్తిపాడు : పెదనందిపాడు, కాకుమాను, వట్టిచెరుకూరు
మంగళగిరి : తాడేపల్లి, మంగళగిరి


# అనంతపురంలో జరిగిన సూపర్ సిక్స్ : సూపర్ హిట్ సభ దృశ్యమాలిక

– విశేషంగా తరలి వచ్చిన కూటమి శ్రేణులు – అనంతపురం జిల్లా శ్రేణులను అభినందించిన సీఎం, డిప్యూటీ సీఎం, బిజెపి నేత











**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో :** కూటమి ప్రభుత్వం రాయలసీమలోని. అనంతపురంలో బుధవారం నిర్వహించిన " సూపర్ సిక్స్–సూపర్ హిట్ సభ బ్రహ్మాండంగా విజయవంతమైనది. ఈ సభలో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, బిజెపి అధ్యక్షుడు మాధవ్ పాల్గొన్నారు. రాష్ట్రంలో ఉన్న మంత్రులు,ఎమ్మెల్యేలు, కూటమిలో ముఖ్య నేతలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత తొలిసారి నిర్వహించిన బహిరంగ సభ కావడంతో తెదేపా, జనసేన, బిజెపి కార్యకర్తలు నలుమూలల నుంచి విశేషంగా తరలివచ్చారు. మూడు పార్టీ నాయకులు చేసిన ప్రసంగం కార్యకర్తల్లో ఉత్సాహాన్ని నింపింది. రఫ్ఫా రఫ్ఫా అంటే చూస్తూ ఊరుకుంటామా ఎక్కడుంది సిబిఎన్ అని ముఖ్యమంత్రి చంద్రబాబు వాడిన మాట కార్యకర్తల్లో ఉత్సాహాన్ని నింపింది. మాజీ సిమ్ వైసిపి అధినేత జగన్ ను ఓనమాలు తెలియని వ్యక్తిగా పోల్చారు. ఈ సభ సక్సెస్ కావడంతో శ్రేణుల్లో ఉత్సాహం ఊరకలేస్తోంది. అనంతపురం జిల్లా తెదేపా నాయకులు ఎలాంటి లోటు లేకుండా ఇక్కడ వసతులు కల్పించారు. ఏర్పాట్లు భేష్ గా ఉన్నాయి. ఈ సభ సక్సెస్ కావడం వెనుక అనంతపురం జిల్లా కూటమి నేతల పనితీరును చంద్రబాబు, పవన్ కళ్యాణ్, మాధవ్ ప్రశంసించారు.



# పాతమంగళగిరి హిందూశ్మశానవాటికకు సరికొత్త సొబగులు

- మంత్రి నారా లోకేష్ ఆలోచనలకు ప్రతిరూపంగా మహాప్రస్థానం
- చురుగ్గా జరుగుతున్న నిర్మాణ పనులు
- త్వరలో తాడేపల్లిలోనూ ఇదేతరహాలో మహాప్రస్థానం

**మంగళగిరి, మేజర్ న్యూస్ :** రాష్ట్ర మానవవనరులు, ఐటీ, ఎలక్ట్రానిక్స్, ఆర్టీజీఎస్ శాఖల మంత్రి నారా లోకేష్ తాను ప్రాతినిధ్యం వహిస్తున్న మంగళగిరి నియోజకవర్గం దేశంలోనే ఓ మోడల్ గా తీర్చిదిద్దాలనే సంకల్పంతో ముందుకుసాగుతున్నారు. ఆయన ఎక్కడికివెళ్లినా.. అక్కడ వున్న వసతులను గమనిస్తూ.. మంగళగిరి నియోజవర్గానికి అన్వయించుకుంటారు. ఏమాత్రం అవకాశంవున్నా వదిలిపెట్టే ప్రసక్తేలేదు. అంతగా మమేకమయ్యారు... మంగళగిరితో.. ప్రధానంగా మంగళగిరి నియోజకవర్గంలో శ్మశానవాటికల్లో పరిస్థితులు దారుణంగా వుండడంతో వాటిని చక్కదిద్దేందుకు నడుంకట్టారు మంత్రి నారా లోకేష్. ఇప్పటికే సొంత నిధులతో వడ్డేశ్వరం గ్రామంలో 8 శ్మశానవాటికల్లో మౌలిక సదుపాయాలు కల్పించారు. నియోజకవర్గంలో దాదాపు 100కుపైగా శ్మశానవాటికల రూపురేఖలు మారిపోయేలా సొంతనిధులతో ఆధునిక వసతుల కల్పనకు గాను చర్యలు తీసుకోగా... ఇప్పటికే కొన్ని పూర్తికాగా... మరికొన్ని వివిధ దశల్లోవున్నాయి. మరీముఖ్యంగా పాత మంగళగిరిలోని హిందూశ్మశానవాటికను చూస్తే ఆ పరిసరాలకే వెళ్లాలనిపించదు. అంతఘోరంగా వుందీ శ్మశానవాటిక. దీంతో మంత్రి నారా లోకేష్ పాత మంగళగిరిలోని హిందూశ్మశానవాటికకు సరికొత్తరూపు తీసుకువచ్చేందుకు ప్రత్యేక దృష్టి సారించారు. ఆ మేరకు ఫీనిక్స్ గ్రూపు నుంచి 3 కోట్ల సీఎస్ ఆర్ నిధులు మంజూరు



చేయించారు. ప్రస్తుతం పాతమంగళగిరిలోని హిందూ శ్మశానవాటిక పునఃనిర్మాణపనులు శరవేగంగా జరుగుతున్నాయి. ఇప్పుడిక్కడ కడుతున్న శ్మశానవాటిక పూర్తయితే మన వూరేనా... మన వూళ్లో మహాప్రస్థానం ఇంత అద్భుతంగా వుందా అంటే ఆశ్చర్యపోవడమే కాదు.. మనం గొప్పగా చెప్పుకునే రోజులు ఎంతోదూరంలో లేవు.

**మహాప్రస్థానం ప్రత్యేకతలు...**

సుమారు రెండెకరాల స్థలంవున్న పాతమంగళగిరి హిందూ శ్మశానవాటికలో పునఃనిర్మాణ పనులు చురుగ్గా జరుగుతున్నాయి. ఫీనిక్స్ ఫౌండేషన్ దాతృత్వం, సామాజిక కారణాలపై దాని ఆలోచనాత్మక, ఆవిష్కరణ విధానం ఎందరో ప్రశంసలు అందుకుంది. ఈ ఫీనిక్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో చేపట్టిన పాతమంగళగిరిలోని హిందూ శ్మశానవాటిక పునఃనిర్మాణ పనులు పూర్తయితే భూతల స్వర్గాన్ని తప్పక తలపింపజేస్తుందీ మహాప్రస్థానం. ఇందులో కల్పిస్తున్న సదుపాయాలు... నాలుగు చితు లు... ఎదురుగా వేచి ఉండే గదులు, అన్నదానం హాల్, వాష్ రూమ్‌లు (పురుషులు మరియు స్త్రీలు), మార్చురీ, విస్తారమైన వాహన పార్కింగ్, చెక్కనిల్వ స్థలం, కర్మ(పూజ) గదులు, పక్షులకు ఆహారమిచ్చే స్థలం, అందమైన ల్యాండ్



స్కేపింగ్, అంతర్గత రోడ్లు మొదలైనవి రూపుదిద్దుకుంటాయి. ఈ శ్మశానవాటిక పర్యావరణానికి అనుకూలమైనదేకాకుండా కుటుంబాలు తమ ప్రియమైనవారికి గౌరవప్రదమైన అంతిమ వీడ్కోలు చెప్పాలనే లక్ష్యంతో పరిశుభ్రమైన, ఓదార్పునిచ్చే ప్రదేశంగా తీర్చిదిద్దుతారు. ఇక పాతమంగళగిరి హిందూశ్మశానవాటిక కొత్తరూపు దాల్చాక.. ఏ సంకోచం లేకుండా తమ ప్రియమైనవారికి గౌరవప్రదమైన అంతిమ వీడ్కోలు పలికేందుకు తప్పకుండా మహాప్రస్థానం వరకు విచ్చేస్తారు. అంతగా మహాప్రస్థానం రూపుదిద్దుకుంటుంది... అంతిమసంస్కారం పూర్తయ్యేవరకు వేచివుంటారిక. పాతమంగళగిరిలోని హిందూశ్మశానవాటిక పునఃనిర్మాణ పనులు పూర్తయిన వెంటనే తాడేపల్లిలోనూ ఇదే మోడల్ లో శ్మశానవాటిక నిర్మాణం చేపట్టాలని మంత్రి నారా లోకేష్ నిర్ణయించారు. ఏదిఏమైనప్పటికీ మంగళగిరి నియోజకవర్గానికి ప్రజాప్రతినిధిగా నారా లోకేష్ చిరస్మరణీయ విజయాన్ని ఏ క్షణాన అందుకున్నారో... ఆనాడే బీజం పడింది.. అన్ని రంగాల్లోనూ మంగళగిరి తనదైన ముద్రను సంతరించుకునేలా తీర్చిదిద్దాలని..! కార్యసాధకులు.. తప్పకసాధిస్తారు.. అందులో ఏమాత్రం సందేహం అక్కర్లేదు.